www.vishalabharati.com
epaper:vishalabharati.com
గురువారం, 09.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 208

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు షెడ్యూల్

- నేటి నుంచి ఫస్ట్ ఫేజ్ అప్లికేషన్లు
- ఈనెల 31 వరకు చాన్స్
- జూన్ 1 నుంచి క్లాసులు
- ఇంటర్ బోర్డు వెల్లడి

వివరాలు 2లో





# శరీర రంగును చూపి ప్రజలను అవమానిస్తారా?

- ఇంతకంటే అమానుషం ఉంటుందా?
- శామ్ పిట్రోడా వ్యాఖ్యలను ఖండించిన ప్రధాని
- ద్రౌపది ముర్మును కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకించింది
- కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ ఫైర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మూడో విడత సార్వత్రిక ఎన్నికలతోనే ఎన్డీయే విజయం ఖాయమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వరంగల్ పరిధిలోని మామునూరులో నిర్వహించిన భాజపా ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన 'జాతి వివక్ష' వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా ఖండించారు. శరీర రంగు చూపి ప్రజలను అవమానిస్తారా? అని మండిపడ్డారు.

"కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగానికి ఎలాంటి రక్షణ లేదు. మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదని స్పష్టంగా ఉన్నా కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లకు కోతపెట్టి ముస్లింలకు ఇచ్చారు. ఎస్సీల విషయంలో ఆ పార్టీ వెనకడుగు వేసింది. దీనిపై నేనిచ్చిన వాగ్దానం నెరవేరుస్తా. తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ మంజూరు చేశాం. అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక దళిత వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశాం. రెండోసారి వచ్చాక ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేశాం. ఆ ఆదివాసీ బిడ్డను హస్తం పార్టీ వ్యతిరేకించింది. ఆమెను ఓడించాలని యత్నించింది. దేశాన్ని ఎటువైపు తీసుకెళ్లాలని ఆ పార్టీ చూస్తోంది? చాలా మంది ప్రజల శరీరరంగు నలుపు ఉంటుంది. దాని ఆధారంగా ఆ వ్యక్తి యోగ్యతను నిర్ణయిస్తారా? శ్రీకృష్ణుడి రంగు కూడా నలుపు అని గుర్తించాలి'' అని మోదీ వ్యాఖ్యానించారు. దక్షిణాది ప్రజలు ఆఫ్రికన్లలా కనిపిస్తారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్‌పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన వేళ ప్రధాని ఈ విధంగా స్పందించారు. దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని.. శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే దాన్ని తానెప్పటికీ సహించబోనని ప్రధాని హెచ్చరించారు.

### దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్లలా కన్పిస్తారు..': మరో వివాదంలో శామ్ పిట్రోడా

"కాంగ్రెస్ ఎక్కడ గెలుస్తుందో భూతద్దంలో వెతకాల్సిన పరిస్థితి. ఆ పార్టీ హయాంలో రూ.వేల కోట్ల కుంభకోణాలు వెలుగుచూశాయి. ఇండియా కూటమి ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులను తీసుకువస్తామని చెబుతోంది. ప్రతి పార్టీకి ఒక్కో ప్రధాని ఉంటే దేశం బాగుపడుతుందా? రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ మోసగించింది. రాష్ట్రంలో అ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయింది. ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట ప్రజల సొమ్ము దోపిడీకి గురవుతోంది. అందులో ఒక భాగం హైదరాబాద్.. మరో భాగం దిల్లీకి వెళ్తోంది. భారాస ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణానికి పాల్పడింది. ఆ పార్టీని రక్షించే పనిలో కాంగ్రెస్ ఉంది. కాళేశ్వరం పేరిట జరిగిన నష్టాన్ని ఇప్పుడు రైతులు భరించాల్సిన పరిస్థితి. అన్నదాతకు భాజపా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. రికార్డు స్థాయిలో వరి, పత్తి కొనుగోళ్లు చేశాం. అన్నదాతలకు కిసాన్ సమ్మాన్ నిధి అందిస్తున్నాం. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించాం. వరంగల్‌లో టెక్‌స్టైల్ పార్కు ఏర్పాటు చేసినా సరిగా నిర్వహించట్లేదు" అని మోదీ అన్నారు.

# పసుపుబోర్డుకు జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలి

- 5 నెలల్లో పసుపుబోర్డు అంటూ అరవింద్ మోసం
- వందరోజుల్లో చక్కెర పరిశ్రమలన్న కవిత మోసం
- ఆర్మూర్ రైతులు కూడా ఉత్తరాది రైతుల వలే పోరాడాలి
- సీఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు వందరోజుల్లో చక్కెర పరిశ్రమలు తెరిపిస్తానని కవిత హామీ ఇచ్చారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. రైతులకు మాట ఇచ్చి మోసం చేస్తే, బండకేసి కొడతామని నిజామాబాద్ రైతులు నిరూపించారని ఆయన పేర్కొన్నారు. గెలిచిన 5 నెలల్లో పసుపుబోర్డు తెస్తానని ధర్మపురి అర్వింద్ బాండ్ పేపర్ రాసిచ్చారని, పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న మోదీ ఎన్నికల ముంగిట పసుపుబోర్డు ప్రకటన చేశారని, గుజరాత్, యూపీలో ప్రకటన చేస్తే, పదేళ్లు నెరవేరకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలంటే మోదీకి చులకన, సులువుగా మోసం చేయొచ్చని భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆర్మూర్‌కు కనీసం మున్సిపాలిటీ కార్యాలయం కూడా తేలేదని, నిజామాబాద్, ఆర్మూర్‌ను ఇక్కడి నేతలే మోసం చేశారని దుయ్యబట్టారు. పంజాబ్, హరియాణా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్, ఆర్మూర్ రైతులు కూడా ఉత్తరాది రైతుల వలే పోరాడాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం మిగతా 3లో

# మోదీ కొంచెం భయపడుతున్నారు

### అంబానీ-అదానీ నుంచి రాహుల్‌కు డబ్బు ట్రక్కులు అన్న వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డ రాహుల్ గాంధీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

అదానీఅంబానీలపై మాట్లాడడం లేదని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ ఎదురుదాడి చేశారు. తనకు ట్రక్కులో డబ్బులు అందించినట్లు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ విషయంపై సీబీఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తన వ్యక్తిగత అనుభవం గురించి తమకు చెబుతున్నారంటూ విమర్శించారు. ఈ మేరకు ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "మోదీ కొంచెం భయపడుతున్నారు. సాధారణంగా ఎప్పుడూ మూసివేసిన గదుల్లోనే మిగతా 2లో



# రేవంత్ కు అహంకారం

- జర్నలిస్టులను జైల్లో వేస్తే బుద్ధొస్తుందని అంటున్నాడు
- బూతులు, కోతలు కోయడం తప్ప చేతల్లో లేవు
- చేతలు కేవలం ట్యాక్స్ వసూలు చేయడంలోనే..
- ఏ తిట్లు తిట్టాలి, ఫేక్ వీడియోలపైనే రీసెర్చ్
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



వివరాలు 2లో

# మోదీ ప్రధాని అయితే ఎన్నికలు జరగవు

- కేసీఆర్ ఈ డేట్ గుర్తు పెట్టుకోండి
- జూన్ 5న కాంగ్రెస్ లోకి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- కేసీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలు.
- కేసీఆర్ అబద్ధాలు రామాయణం కంటే పెద్దగా ఉన్నాయి
- 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుంది: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



వివరాలు 2లో

# బీజేపి పాలనలో అచ్చేదిన్ రాలే సచ్చేదిన్ వచ్చినాయి

- మోడీ 150 వాగ్దానాల్లో పదేండ్లలో ఏ ఒక్కటి అమలు కాలేదు
- పాకిస్థాన్ పేరుతో ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు
- అంబానీ అదానీలకు లక్షల కోట్లు మాఫీ చేస్తున్నాడు
- కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసింది.. తెలంగాణను ఆగం చేసింది
- ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఫ్రీ బస్సు పాస్ తప్ప మిగతావేవి అమలు కాలేదు
- ప్రాణం ఉన్నంతవరకు తెలంగాణకు అన్యాయం జరగనివ్వను
- మెదక్ ఎంపీగా వెంకట రామిరెడ్డిని గెలిపించండి
- పటాన్ చెరు రోడ్ షోలో కేసీఆర్



వివరాలు 2లో

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో పంట చేతికొచ్చే తరుణంలో అకాల వర్షాలు, రైతులను కలవరపెడుతున్నాయి. ఐకేపీ విక్రయ కేంద్రాలకు తరలించిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఈ నేపథ్యంలో పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మద్ధతు ధరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.వర్షానికి ధాన్యం కొట్టుకుపోయి రైతు నష్టపోతే, దానికి కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయాన్ని ప్రభుత్వం అత్యవసర అంశంగా పరిగణిస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పగడ్బందీగా నడుస్తున్నాయని అందుకు కావాల్సిన మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించినట్లు చెప్పారు. రైతుల నుంచి ధాన్యాన్ని ఎఫ్‌సీఐ తీసుకునే సమయంలో ధర తగ్గితే తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తాగునీటి కోసం నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి కృష్ణా నీటి నుంచి ఇవ్వాలని



కర్ణాటక ప్రభుత్వాన్ని కోరగా 2.25 టీఎంసీల నీళ్లు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిందని వెల్లడించారు. మేడిగడ పై ఎన్‌డీఎస్‌ఏ మధ్యంతర నివేదిక ఇచ్చిందని పూర్తి నివేదిక రావాల్సి ఉందని, వారం పది రోజుల్లో సమగ్ర నివేదిక వస్తుందని మంత్రి వివరించారు.ఆ తగ్గిన మొత్తం మిగతా 3లో

# ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు షెడ్యూల్

**విశాలభారతి స్టేట్ బ్యూరో :**

రాష్ట్రంలో 202425 విద్యాసంవత్సరానికి గాను జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్ బోర్డు అధికారులు బుధవారం షెడ్యూల్ విడుదల చేశారు. మే 9 నుంచి ఫస్ట్ ఫేజ్ అప్లికేషన్ల ప్రక్రియ మొదలుకానుంది. కాగా ఈనెల 31 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. కాగా జూన్ 1వ తేదీ నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభం కానున్నాయి. కాగా జూన్ 30వ తేదీలోపు తొలి దశ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు అధికారులు స్పష్టంచేశారు. పదో తరగతిలో వచ్చిన జీపీఏ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నారు. ప్రవేశాల కోసం ఎలాంటి రాత పరీక్ష నిర్వహించకూడదని కాలేజీలకు ఇంటర్ బోర్డు అధికారులు హెచ్చరించారు. ఇతర వివరాలకు acadtsbie.cgg.gov.in లేదా tsbie.cgg.gov.in అనే వెబ్ సైట్ ను సందర్శించాలని అధికారులు సూచించారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**విశాలభారతి స్టేట్ బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వెల్లడించారు. మిల్లర్లు తరుగు తీస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతేడాది ఇదే సమయానికి 13.77 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఇప్పుడు 24.85 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు వివరించారు. గతంలో కంటే ఈసారి రెట్టింపు కొనుగోలు చేసామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులను మూడు నాలుగు రోజులకే చెల్లిస్తున్నామని తెలిపారు..మరోవైపు అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొమ్మురవెల్లిలోని పీపీపీ కేంద్రాలను ఆయన సందర్శించారు. ప్రైవేట్ భూముల్లో ఏర్పాటు చేసిన పీపీసీ కేంద్రాల అద్దెను రైతుల నుంచి వసూలు చేస్తున్న విషయాన్ని అధికారులతో ఆరా తీశారు. ఐకేపీ కేంద్రాల సొసైటీ కమీషన్ నుంచి పీపీసీలు అద్దె చెల్లించాలని జాయింట్ కలెక్టర్‌ను డీఎస్ చౌహాన్ ఆదేశించారు.

# బీజేపి పాలనలో అచ్చేదిన్ రాలే.. సచ్చేదిన్ వచ్చినాయి

**పటాన్ చెరు,విశాలభారతి:**



బీజేపీ పాలనలో అచ్చే దిన్ రాలేదు కానీ పేదలకు సచ్చే దిన్ వచ్చాయని, ప్రధాని నరేంద్ర మోడీ గద్దెనెక్కి 10 సంవత్సరాలు గడిచినా చేసిన 150 వాగ్దానాలలో ఏ ఒక్కటిని నేరవేర్చలేదని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కు మద్దతుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో బుధవారం రాత్రి నిర్వహించిన రోడ్డు షోలో కెసిఆర్ మాట్లాడారు. మోడీ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నాడని మండిపడ్డారు. బిజెపి మోడీ అజెండాలో పేదల కష్టాలు ఉండవని, ధనికుల బాధలు మాత్రమే ఉంటాయని ఎద్దేవ చేశారు. ఆదాని, అంబానీ, పెద్ద పెద్ద కార్పొరేట్లకు 15 లక్షల కోట్లు మాఫీ చేసినట్టు తెలిపారు. పాకిస్తాన్ పేరు చెప్పి మనకు ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేసిందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. పారిశ్రామికంగా తెలంగాణను తాము ఎంతో అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో పారిశ్రమలు ఇక్కడ నుండి తరలి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పటాన్ చెరును ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేసినట్టు గుర్తు చేశారు. కరెంటు ఇవ్వడం, టీఎస్ ఐపాస్ వల్ల తమ హాయంలో తెలంగాణ బాగా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ కుప్ప కూలిందని, స్క్వేర్ ఫీటుకు 75 రూపాయలు టాక్స్ ఎందుకు ప్రధాన కారణమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరుగ్యారంటీలల్లో ఒక్క ఫ్రీ బస్సు తప్ప మిగతావి అమలు కాలేదన్నారు. హామీలు అమలు చేయాలని అడిగితే నా గుడ్లు పీకి గోళీలు ఆడుకుంటా, పెగులుదీసి మెదలేసుకుంటా అని ముఖ్యమంత్రి అంటున్నాడని చెప్పారు. నా షెడ్డి గుంజుకొంటాడట ఏంజేసుకుంటాడో అని అన్నారు. కొత్త పథకాలుకు రావు, పాతవన్ని అన్నీ బందు అయ్యాయని, కల్యాణలక్ష్మితో తులం బంగారం అన్నాడు.. ఏమైందని ప్రశ్నించారు. పరిశ్రమలు తరలిపోతున్నా బడే బాయి చోటే బాయి కలిసి ఆగం చేస్తున్నారన్నారు. మన హక్కులు మనం కాపాడుకోవాలంటే మన బిఆర్ఎస్ గెలవాలాన్నారు. తెలంగాణ కోసం నా ప్రాణమైనా బలిపెడుతా గానీ అన్యాయం జరగనీయను అని తేల్చి చెప్పారు. పటాన్ చెరులో పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని, వచ్చేది మా ప్రభుత్వమే జాగ్రత్త.. అని పోలీసులకు కెసిఆర్ హెచ్చరించారు. ముస్లిం సోదరులారా కాంగ్రెస్ కు ఓటేస్తే బీజేపీ గెలుస్తది జాగ్రత్త అని చెప్పారు. మన పరిశ్రమలు మనకే ఉండాలన్న, మన గోదావరి, కృష్ణ నీళ్లు మనకే దకాలన్న..బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ 12 ఎంపీ సీట్లు గెలిస్తేనే తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోగలుగుతామని చంద్రశేఖర రావు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కె. సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ కొంచెం భయపడుతున్నారు

**మొదటిపేజీ తరువాయి**

అంబానీఅదానీ గురించి మట్లాడే మోదీ తొలిసారిగా ప్రజల్లో మాట్లాడారు. టెంపో ట్రక్కులో వచ్చి డబ్బులు ఇచ్చారని చెబుతున్నారు. అది మీ వ్యక్తిగత అనుభవమా? ఈడీ, సీబీఐతో దర్యాప్తు చేయించండి. నాకు ఏం భయం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు. హఠాత్తుగా ఈ ఎన్నికల్లో అంబానీ అదానీల గురించి మాట్లాడడం రాహుల్ గాంధీ మానేశారెందుకని ప్రధాని మోదీ ప్రశ్నించారు. వారితో ఏమైనా రహస్య ఒప్పందం కుదిరి ఉంటుందేమోనని ఎద్దేవా చేశారు. తెలంగాణలోని వేములవాడలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఇలా వ్యాఖ్యానించారు. "మీరు గత ఐదేళ్ల నుంచి కాంగ్రెస్ యువరాజును చూడండి. తరచూ అంబానీఅదానీ పేర్లే చెబుతుంటారు. కానీ, ఎన్నికల ప్రకటన వచ్చిన నాటినుంచి వారిని వెక్కిరించడం మానేశారు. వారి నుంచి ఎంత సొమ్ము తీసుకొన్నారో రాహుల్ తెలంగాణ ప్రజలకు చెప్పాలి. డబ్బు కట్టలతో భారీ వాహనాలు కాంగ్రెస్‌కు చేరుకొన్నాయా. ఏం ఒప్పందం జరిగింది? రాత్రికి రాత్రే వారిని విమర్శించడం ఆపేశావు. మొత్తం మీద కచ్చితంగా ఏదో ఉంది" అని ప్రధాని మోదీ ప్రశ్నించారు.

గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తరచూ ప్రధాని మోదీని విమర్శిస్తూ ఆయనకు అంబానీఅదానీ సన్నిహితులని, వారి కోసమే పాలసీలు చేస్తారని ఆరోపించేవారు. ఆయన ఎన్నికల ప్రచారాల్లో వారిద్దరే ప్రధాన అజెండాగా ఉండేవి. మంగళవారం కూడా రాహుల్ ఝార్ఖండ్‌లో మాట్లాడుతూ 'భాజపా మీరు వనవాసులని అంటుంది. అటవీ భూములను అదానీకి ఇస్తుంది' అని వ్యాఖ్యానించారు.

# రేవంత్‌కు అహంకారం

**విశాల భారతి,స్టేట్ బ్యూరో :**

జర్నలిస్టులను ఒకరిద్దరిని జైల్లో వేస్తే బుద్ధొస్తుందన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఫైరయ్యారు. దీన్ని బట్టి రేవంత్ కు ఎంత అహంకారం ఉందో అర్ధమవుతోందని ఆయన విమర్శలు ఎక్కుపెట్టారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రికి బూతులు మాట్లాడటం, కోతలు కోయడం తప్ప హామీలు అమలు చేతల్లో ఏమాత్రం లేవని మండిపడ్డారు. చేతలు కేవలం ట్యాక్స్ వసూలు చేయడంలోనే ఉన్నాయని ఆరోపణలు చేశారు. ప్రత్యేకంగా రీసెర్చ్ టీమ్ ను రేవంత్ పెట్టుకున్నారని విమర్శించారు. కొత్త తిట్లు, ఫేక్ వీడియోలను తయారు చేసి సర్క్యులేట్ చేయడంపై రీసర్చ్ టీం పెట్టుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్.. బీజేపీపై రిజర్వేషన్ అశంపై బురద చల్లాలని చూసిందని, అయితే ఈ ప్రచారం ఫెయిల్ అయిందని, బీజేపీపై విపక్షాలు చేస్తున్న వ్యతిరేక ప్రచారం తమకు సానుకూలంగా మారుతోందన్నారు. ముఖ్యమంత్రిది బాధ్యతారాహిత్యమైన విమర్శ అని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి మద్దతు పెరగడం చూసి కాంగ్రెస్ నేతల్లో కలవరం మొదలైందన్నారు. సీఎం ప్రసంగాల్లో అసహనం కనబడుతోంన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వైఖరి ఒకటేనని, వీరికి ఏ తేడా లేదన్నారు. ముఖ్యమంత్రిలో అభద్రతాభావం, అసహనం పెరిగిపోయిందని పేర్కొన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేయడంలో రెండు పార్టీలు పోటీపడుతున్నాయన్నారు. అబద్ధాల ప్రచారంలో కల్వకుంట్ల కుటుంబానికి, రేవంత్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని కిషన్ రెడ్డి ఎద్దేవాచేశారు. గెలవలేని సీట్లకు కేంద్రమంత్రి పదవి ఇప్పిస్తానని రేవంత్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్ని సెటైర్లు వేశారు. రైతు భరోసాను కేంద్ర ఎన్నికల సంఘం నిలిపివేసిందని, ఎన్నికలు వస్తాయని ముందే తెలిసినా.. రైతుభరోసా ఎందుకివ్వలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు పంచినా.. తెలంగాణలో బీజేపీ రెండంకెల మార్కు దాటడం ఖాయమని కేంద్ర మంత్రి జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు.. శామ్ పిట్రోడా జాత్యాంహకార వ్యాఖ్యలు చేయడంపై కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. భిన్నత్వంలో ఏకత్వానికి భారతదేశం ప్రతీక అని, దేశ ప్రజలపై కాంగ్రెస్ దురహంకార వైఖరికి అద్దం పడుతోందని ఫైరయ్యారు. గతంలో ప్రధానమంత్రిపైనా 'నీచ్' (తక్కువజాతి) అని మాట్లాడారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రజల ఆదరణ కోల్పోతుందని తెలిసినప్పుడల్లా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సాధారణమైపోయిందని కిషన్ రెడ్డి విమర్శలు చేశారు.

## రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని

# ప్రజలు ఖండిస్తున్నారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రిజర్వేషన్ రద్దు ప్రచారం విఫలమైందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారని తెలిపారు. రిజర్వేషన్ లబ్దిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు హైదరాబాద్లోని పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన కిషన్రెడ్డి, పార్టీ ప్రచారానికి ఊరూరా అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కాషాయ పార్టీ గెలువబోతుందన్న కేంద్రమంత్రి, విపక్షాలు చేస్తున్న వ్యతిరేక ప్రచారం తమకు సానుకూలంగా మారుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది బాధ్యతారాహిత్యమైన విమర్శగా కిషన్రెడ్డి పేర్కొన్నారు. సీఎం ప్రసంగాల్లో అసహనం కనపడుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. "కేంద్రంతో బీఆర్ఎస్ పార్టీ ఘర్షణ వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, కానీ తాను ఆ రకంగా చేయనని రేవంత్రెడ్డి గతంలో చెప్పారు. తెలంగాణ అభివృద్ధిని కోరుకుంటున్నాను కావున కేంద్రంతో ఘర్షణ పెట్టుకోకుండా సఖ్యతగా ఉంటానని సీఎం అన్నారు. అలానే రాష్ట్రానికి రావాల్సిన నిధులు తెస్తానని రేవంత్ నాడు చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఉన్నపళంగా బీజేపీతో ఘర్షణ వైఖరిని ఎందుకు ప్రదర్శిస్తున్నారు. గాడిద గుడ్డుతో ఎందుకు ఊరేగుతున్నారు. కేంద్ర సర్కార్పై బురద జల్లే విధానంలో ఆ రెండు పార్టీలు ఒకటే వైఖరి అవలంబిస్తున్నాయి.,ప్రధానమంత్రి స్వయంగా, తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు రిజర్వేషన్లపై ఎలాంటి ఆందోళన అక్కర్లేదని చెప్పినా దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇద్దరు ముగ్గురు జర్నలిస్టులను జైల్లో వేస్తే బుద్ధి వస్తుందన్న రేవంత్ రెడ్డి ప్రకటనలు, ఆయన అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. బీజేపీ చేపట్టిన ఊరూరా ప్రచారానికి అద్భుతమైన స్పందన వస్తోందని తెలిపారు. అదేవిధంగా కమలానికి వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీపడుతున్నాయని దుయ్యబట్టారు. కొత్త కొత్త తిట్లు, అబద్ధాల కోసం పరిశోధన బృందాలను రేవంత్‌రెడ్డి నియమించుకున్నారని కిషన్రెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్రంతో బీఆర్ఎస్ ఘర్షణ వల్లే నాడు రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మొన్నటి వరకు రేవంత్‌రెడ్డి మాట్లాడారని, తాను మాత్రం కేంద్రంతో ఘర్షణ పెట్టుకోకుండా సఖ్యతగా ఉండి నిధులు తెస్తానని చెప్పిన విషయాన్ని కేంద్రమంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు ఉన్నపళంగా బీజేపీతో ఘర్షణ వైఖరిని ఎందుకు ప్రదర్శిస్తున్నారో ఆయనకే తెలియాలని వ్యాఖ్యానించారు.

## అంబేద్కర్ వర్సిటీ

# అకడమిక్ అభివృద్ధిపై చర్చ

- ఇక నుంచి ప్రతి గురువారం నిర్వహణ
- టీ-శాట్ ఆధ్వర్యంలో టెలీ కాన్ఫరెన్స

**విశాలభారతీ,స్టేట్ బ్యూరో :**

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అకడమిక్, అభివృద్ధి కార్యకలాపాలపై గురువారం చర్చించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ఈఎంఆర్ అండ్ ఆర్‌సీ డైరెక్టర్ వడ్డాణం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ యూ ట్యూబ్ ఛానల్, టీశాట్ నిపుణ ద్వారా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, అధ్యయన కేంద్రాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. 04023680456 నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సీతారామ రావు, అకడమిక్ డైరెక్టర్ పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ ఏవీఆర్ఎన్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఇక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రతి గురువారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు

# హైదరాబాద్ కు చేరుకున్న అమిత్ షా

- షెడ్యూల్ కంటే ముందుగానే రాక
- నేడు భువనగిరిలో ప్రచారం
- రేపు ప్రధాని మోడీ టూర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :**



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా షెడ్యూల్ లో మార్పులు చోటు చేసుకున్నాయి. వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆయన ప్రచారానికి గురువారం రావాల్సి ఉంది. కానీ షెడ్యూల్ కంటే ముందుగానే బుధవారం రాత్రి హైదరాబాద్ కు వచ్చారు. కాగా గురువారం ఉదయం 9 గంటలకు భువనగిరిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తరుపున ప్రచారం నిర్వహించనున్నారు. వాస్తవానికి షా.. గురువారం చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి తరుపున ప్రచారం చేయాల్సి ఉండగా దాన్ని మార్చుకున్నారు. కాగా ఈనెల 11న అమిత్ షా వికారాబాద్, వనపర్తిలో జరిగే బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఇదిలా ఉండగా శుక్రవారం ప్రధాని మోడీ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు హాజరవుతారు. గురువారం కేంద్రం రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం పలు ఎన్నికల ప్రచారం సభలకు హాజరు కానున్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు

# అండగా ఉంటాం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:ఖమ్మం:**

నాడు ఎన్నో త్యాగాలు చేసి, తెలంగాణ సాధనకు కృషి చేసిన పోరాట యోధులందరికీ అండగా ఉంటామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం కైకొండాయిగూడెం వద్ద నిర్వహించిన ఉద్యమ యోధుల ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని అభయ మిచ్చారు.

### మీ సేవలు అమూల్యం: పొంగులేటి ప్రసాద్ రెడ్డి

ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని పల్లె పల్లెనా ప్రచారం చేయాలని, రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేవీ. కృష్ణా రావు, ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మోదీ ప్రధాని అయితే

# ఎన్నికలు జరగవు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని అయితే దేశంలో ఎన్నికలే జరగవని, ఓట్ల కోసం ఆయన మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆరోపించారు. దేశం మొత్తం బీజేపీ నాయకుల ఆధీనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఎన్నికలు జరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్లో నిర్వహించిన మీట్ ది ప్రెస్లో ఆయన పాల్గొని మాట్లాడారు."కేసీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలు ప్రపంచంలో ఏ నేత కూడా చెప్పలేదు. అధికారంలోకి వస్తే దళితుడిని సీఎం చేస్తానని గులాబీ అధినేత లక్షసార్లు చెప్పారు. గత ఎన్నికల్లో నల్లధనం తెస్తామని ప్రచారం చేసి గెలిచిన మోదీ, ప్రస్తుతం రాముని జపం చేస్తున్నారు. అదానీ, అంబానీ చేతుల్లో దేశ సంపద ఉంది. జీఎస్టీ రూపంలో భారీ మోసం జరుగుతోంది." అని కోమటిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ అబద్ధాలు రామాయణం కంటే పెద్దగా ఉన్నాయని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. డిపాజిట్లడీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 అసెంబ్లీ సీట్లు అవుతాయని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఆ 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలంగాణ పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక సోనియా గాంధీ కాళ్లను కేసీఆర్ మొక్కారని తెలిపారు. అప్పటి టీఆర్ఎస్ (బీఆర్ఎస్)ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని మోసగించారని మండిపడ్డారు. కోసమే ఆయన బస్సు యాత్ర చేస్తున్నారని అన్నారు. ఓట్ల కోసమే బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేసీఆర్ మాట్లాడే భాషకు ఎన్నికల కమిషన్ రెండు రోజులు కాదు శాశ్వతంగా ఆంక్షలు విధించాలని వ్యాఖ్యానించారు. జూన్ 5న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లోకి వస్తారని తెలిపారు. ఆ పార్టీ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కూడా తమ పార్టీలోకి వస్తామని తనను సంప్రదించారని చెప్పారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక

## బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** నల్గొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిని బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేరును ఖరారు చేసింది. గత ఎన్నికల్లోనూ ఆయన పట్టభద్రుల స్థానం నుంచి పోటీ చేసి ఓటమి చవి చూశారు. ఈ స్థానం నుంచి ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో జనగాం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అందువల్ల ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ స్థానానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించాయి. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గత కొన్ని రోజులుగా కమలం పార్టీ అభ్యర్థి ఎవ్వరనే దానిపై తీవ్రంగా చర్చ జరిగింది. నామినేషన్ల దాఖలుకు గురువారం చివరి తేదీ అయినందున ఎట్టకేలకు కాషాయ పార్టీ అధిష్ఠానం ఉత్కంఠకు తెరదింపింది. మే 9వ తేదీన నల్గొండలో ప్రేమేందర్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు.

# టచ్‌లో 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- జూన్ 5న కాంగ్రెస్ లోకి వస్తారు
- నాకు పదవుల మీద ఆశ లేదు
- మరో పదేండ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం
- తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు తిన్నడి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
మరో పదేళ్ల పాటు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తనకు పదవులపై ఆశ లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం గది నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు డిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు అడిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జూన్ 5న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారన్నారు. త్వరలో బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందని జోస్యం చెప్పారు. ఆరుగురు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు తనను సం ప్రదించారని తెలిపారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 అసెంబ్లీ సీట్లు అవుతాయని... ఇందులో 125 కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మద్యం కేసులో ఇరుక్కొని తెలంగాణ పరువు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుందనుకున్నామని... కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని గుర్తించలేకపోయామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందని, అయినప్పటికీ తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. కేసీఆర్‌ని ఫుట్‌బాల్ ఆడుకుంటానన్న తలసాని... తర్వాత మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడని సెటైర్లువేశారు.

రాముడి పేరు మీద బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. పదేండ్లు ప్రధాని ఉండి.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లపై మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఫైరయ్యారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల ముచ్చట ఏమైందని ప్రశ్నించారు. ఏపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపైనా స్పందించారు. ఏపీలో జరిగే ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క సీటు రాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కడప నుంచి ఎంపీగా షర్మిల పోటీ చేస్తున్నారు.వైఎస్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నా షర్మిల పీసీసీ చీఫ్ గా అయినా సరే.. ఒక్క సీటు కూడా రాదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తేల్చేశారు. షర్మిలకు మనోధైర్యం ఇచ్చేలా కొన్ని మాటలు అయినా చెబితే బాగుండేదన్న అభిప్రాయం కాంగ్రెస్ నేతల్లో వినిపిస్తోంది.

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి

## రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ కమిషనర్ డీఎస్ చౌహాన్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ కమిషనర్ డీఎస్ చౌహాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలో మల్యాల మండలం రామన్నపేట ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని, మల్యాల పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను, సందర్శించిన అనంతరం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జగిత్యాలకు వచ్చిన డీఎస్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా జిల్లా పారా బాయిల్డ్ రైస్‌మిల్లర్లు, రా రైస్ మిల్లర్లు కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డీఎస్ చౌహాన్ మాట్లాడారు. జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి స్థాయిలో కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దని తెలిపారు. ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందు కు ఎలాంటి సమస్య రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రైస్‌మిల్లులకు తరలిం చి సకాలంలో వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడానికి ఎటువంటి డబ్బుల ఇబ్బంది లేదని, ధాన్యం అమ్ముకొని ఖాతాల్లో డబ్బులు పడ్డప్పుడే రైతులు ఆనందంగా ఉంటారని తెలిపారు. ఇందుకు సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, సివిల్ సప్లయి డిప్యూటీ మేనేజర్ (మార్కెటింగ్) అభిషేక్ సింగ్, అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా సివిల్ సప్లయి అధికారి వేంకటేశ్వర్‌రావు, మేనేజర్ హతీరాం, డీఆర్‌డీఓ సంపత్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు నవీన్, నాయకులు మధు, రా రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నూనె శ్రీనివాస్, మైలారపు రాంబాబు, నాయకులు దువ్వ రాజు, జిల్లా లారీ ట్రాన్స్ పోర్టు ప్రతినిధులు శ్రీనివాస్, బొమ్మెన శంకర్, సివిల్ సప్లయి శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు



# కేంద్రంలో హంగ్ ప్రభుత్వం

## సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ

**విశాల భారతీ,హైదరాబాద్:**
లోక్‌సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో హంగ్ ప్రభుత్వం ఏర్పడుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ జోస్యం చెప్పారు. ఏపీలోని విజయవాడలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ఏపీలో మాత్రం బీజేపీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఎన్నికల తర్వాత అటు వైసీపీని, ఇటు టీడీపీని చీల్చి బీజేపీ అధికారం చేపడుతుందని తెలిపారు. బీజేపీ గెలిస్తే ద్వారపాలకులుగా జగన్, చంద్రబాబు ఉంటారని ఎద్దేవా చేశారు. విజయవాడలో ప్రధాని మోదీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల కమిషన్‌కు తాను లేఖ రాసినట్టు తెలిపారు.

# పసుపుబోర్డుకు జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలి



**మొదటిపేజీ తరువాయి**
కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. మే 9లోపు రైతుభరోసా పూర్తి చేస్తామని కేసీఆర్‌కు సవాలు విసిరానని, చెప్పిన తేదీ కంటే ముందే మే 6న రైతుభరోసా నిధులు వేసినట్లు పేర్కొన్నారు. పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సవాలు విసిరానని, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అన్నారని తెలిపారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ పూర్తవుతుందని, సిద్దిపేటకు హరీశ్‌రావు శని వదులుతుందని పేర్కొన్నారు. పసుపుబోర్డు తెచ్చుకోవాలంటే జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. చక్కెర పరిశ్రమను తెరిపించి చెరకు రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు

# బెల్టు నేడొక ఫ్యాషన్.. కానీ టైట్ బెల్టుతో పలు అనారోగ్య సమస్యలు



**విశాల భారతీ ప్రత్యేకం:**
యువతీ, యువకులు రోజురోజుకు కొత్త ట్రెండ్ ఫాలో అవుతున్నారు. ఇప్పుడు బెల్టు పెట్టుకోవడం ఒక ఫ్యాషన్ గా మారింది. అసవరం ఉన్నా లేకున్నా.. ఏ డ్రెస్ మీద అయినా పెట్టేస్తున్నారు. కేవలం పురుషులు మాత్రమే కాదు.. స్త్రీలు కూడా బెల్టు పెట్టుకుంటూ ఉంటారు. ఈ రోజుల్లో అందరూ స్టైల్ గా కనపడటానికి ఇష్టపడుతున్నారు. ఒకప్పుడు అవసరం ఉంటేనే బెల్లు పెట్టుకునేవారు కానీ... ఇప్పుడు బెల్టు పెట్టుకోవడం ఒక ఫ్యాషన్. అసవరం ఉన్నా లేకున్నా.. ఏ డ్రెస్ మీద అయినా పెట్టేస్తున్నారు. కేవలం పురుషులు మాత్రమే కాదు.. స్త్రీలు కూడా బెల్టు పెట్టుకుంటూ ఉంటారు.

### టైట్ బెల్ట్ అలవాటు మార్చుకొండి

ఈరోజుల్లో స్త్రీ, పురుషులిద్దరూ జీన్స్ ప్యాంటు ధరిస్తున్నారు. కొందరు బెల్ట్ లేకుండా జీన్స్ ధరిస్తే, కొందరు ప్యాంట్ ఫిట్టింగ్‌ను నిర్వహించడానికి బెల్‌ట్‌ను కట్టుకుంటారు. కొందరికి బెల్టులు చాలా టైట్ గా ధరించే అలవాటు కూడా ఉంటుంది. మీరు కూడా ఇలా చేస్తే, ఈ రోజు నుండి ఈ అలవాటును మార్చుకోండి ఎందుకంటే దీని వలన మీరు చాలా సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బెల్ట్ మాత్రమే కాదు, ప్యాంటును చాలా గట్టిగా కట్టుకోవడం వల్ల కూడా చాలా సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

### కటి ప్రాంతంపై ఒత్తిడి

టైట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల నరాల సమస్య పెరుగుతుంది. ఇది నడుము లేదా పొత్తికడుపులో తిమ్మిరిని కలిగిస్తుంది. టైట్ బెల్ట్ ధరించడం వల్ల రక్తనాళాల్లో రక్త సరఫరా జరగదు. దీని వల్ల ఉదర కండరాలు పనిచేయడం మానేస్తుంది. బిగుతుగా ఉండే బెల్ట్ ధరించడం వల్ల గుండెల్లో మంట , యాసిడ్ రిఫ్లెక్స్ ఎక్కువ కావచ్చు, నిజానికి, బిగుతుగా ఉండే బెల్ట్ మీ కడుపుపై ఒత్తిడి తెస్తుంది, దీనివల్ల కడుపులోని ఆమ్లం గొంతులోకి చేరుతుంది. ఇది ఎసిడిటీ సమస్యలను కలిగిస్తుంది. టైట్ బెల్ట్ ధరించడం వల్ల కటి ప్రాంతంపై ఒత్తిడి ఏర్పడుతుంది, ఇది పునరుత్పత్తి అవయవాలను ప్రభావితం చేస్తుంది. సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది. అంటే గర్భం దాల్చే అవకాశాలను తగ్గిస్తుంది.

### వెన్నెముక దృఢత్వం ఏర్పడుతోంది

బిగుతుగా ఉండే బెల్టులు ధరించడం వల్ల వెన్ను ఎముకలు కూడా ప్రభావితమవుతాయి, దీని కారణంగా మీరు వెన్నునొప్పికి గురవుతారు. సిస్టిక్ నాడి, అనేక ఇతర నరాలు మీ నడుము చుట్టూ వెళతాయి. ఇది ఒత్తిడి కారణంగా మీ శరీరానికి హాని కలిగిస్తుంది. ఇది మీ పాదాలు ఉబ్బడానికి కారణం కావచ్చు. బిగుతుగా ఉండే బెల్టులు ధరించడం వల్ల వెన్నెముక దృఢత్వం ఏర్పడుతుంది. ఇది గురుత్వాకర్షణ కేంద్రాన్ని కూడా మారుస్తుంది, మోకాలి కీళ్లపై ఒత్తిడిని కలిగిస్తుంది. దీని వల్ల భవిష్యత్తులో మెకాలి నొప్పులు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంది.

# నేనూ హిందువునే... మత రాజకీయం వద్దు


## కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి సవాల్



**విశాల భారతీ,హైదరాబాద్:**
తాను నిఖార్సైన హిందువునని... మతం వ్యక్తిగత విశ్వాసమని... రాజకీయాల్లో దాన్ని తీసుకురావడం సరికాదని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్రెడ్డి స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రత్యర్థి ఏం అభివృద్ధి చేశారో చెప్పకుండా... ఏం అభివృద్ధి చేస్తానో చెప్పకుండా.... వట్టి మాటలు చెబుతున్నారని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల బాధలపై మాట్లాడకుండా... భావోద్వేగ అంశాలపై మాత్రమే మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రంజిత్ రెడ్డి బుధవారం శేరిలింగంపల్లి, వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా క్యాడర్ ను ఉద్దేశించి... రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... తాను చేవెళ్ళ ప్రజలకు మంచి చేశానని, మళ్ళీ గెలుస్తనంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. తన ప్రత్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ ప్రాంతం ప్రగతి మరచి లోకల్... నాన్ లోకల్ అంటూ భావోద్వేగ రాజకీయం లేదా మతోన్మాద ఉద్వేగంతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తాను 40 ఏండ్లుగా ఇక్కడే ఉంటున్నానని... తనను నాన్ లోకల్ అనడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రజల ద్వారా ఓట్లను దండుకునేందుకు రకరకాల కుట్రలు చేస్తున్న బిజెపి నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నాఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరిట లోక్ సభ ఎన్నికలలో ప్రజలను రెచ్చగొడుతున్నారని అదే వారికి ఆనవాయితీగా మారిందని వారు మండిపడ్డారు. తాను ఈ ప్రాంతానికి చెందిన వాడిని తనను గెలిపించండంటూ అభివృద్ధి చేసి చూపిస్తానంటూ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఇప్పుడు చెబుతున్నారని చెప్పారు. మరి ఆయన పదవిలో ఉన్నాన్నినాళ్ళు ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారో చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి నాన్ లోకల్ అనే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే విషపూరితమైన ఆరోపణలు కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి గత పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి చేసింది ఏమీ లేదని వారు అన్నారు. సామాన్య ప్రజలకు నిత్యవసరాల ధర పెట్రోల్ డీజిల్ ధర గ్యాస్ ధర ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. దేశంలో నిరుద్యోగం ఎన్నడు లేనివిధంగా గరిష్ట సాయికి చేరిందని కరోనా కష్టాల నుండి ఇంకా సాధారణ మధ్యతరగతి ప్రజలు తీరుకోలేరని వారు అన్నారు. బిజెపి ప్రభుత్వంపై దేశమంతట వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని దీంతో బిజెపి పార్టీ నేతలు ఏం చేయాలో నంబరు పాలుపోవడం లేదని రిజర్వేషన్ల రద్దు అంశాన్ని కాంగ్రెస్ బట్టబయలు చేసిందని వారు తెలిపారు. ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో ప్రజల దృష్టిని మార్చేందుకు బిజెపి పార్టీ నాయకులు రకరకాల కుట్రలు చేస్తున్నారని వారు అన్నారు. బిజెపి పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా అటు దేశంలో ఇటు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండే తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని దీన్ని ప్రజలందరూ గమనించారని రంజిత్ రెడ్డి అన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ సీట్లను గెలిపించి దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

# గణితంలో 200కు గాను 212 మార్కులు వేశారు

## దర్యాప్తుకు ఆదేశించిన విద్యాశాఖ అధికారులు



| ક્રમ | વિષય | કુલ ગુણ | મેળવેલ ગુણ | મેળવેલ ગ્રેડ | વિષયના સંદર્ભમાં નોંધ |
|---|---|---|---|---|---|
| 1 | ગુજરાતી | 200 | 211 | A | |
| 2 | ગણિત | 200 | 212 | A | |
| 3 | પર્યાવરણ | 200 | 169 | A | |
| 4 | હિન્દી | 100 | 94 | A | |
| 5 | અંગ્રેજી | 100 | 95 | A | |
| 6 | | | | | |

**విశాల భారతీ గుజరాత్:**
ఒక విద్యార్థికి పరీక్షా ఫలితాల్లో రెండు సబ్జెక్టుల్లో 200 మార్కులకు గాను 212, 211 మార్కులు వచ్చాయి. ఈ రిజల్ట్ షీట్ చూసి ఆ విద్యార్థి, తల్లి దండ్రులతోపాటు అంతా షాక్ అయ్యారు. కంగు తిన్న విద్యాశాఖ అధికారులు దీనిపై దర్యాప్తునకు ఆదేశించారు. గుజరాత్‌లోని దాహోద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖరసనా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నాల్గవ తరగతి విద్యార్థిని వంశీబెన్ మనీష్‌భాయ్‌కు పరీక్షల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. రెండు సబ్జెక్టులలో 200 మార్కుల కంటే ఎక్కువ వచ్చాయి. గుజరాతీ పరీక్షలో 200కుగాను 211, గణితంలో 200కుగాను 212 మార్కులు సాధించినట్లు రిజల్ట్ షీట్‌లో పేర్కొన్నారు. పరీక్షల్లో తనకు వచ్చిన ఈ మార్కులు చూసి విద్యార్థిని వంశీబెన్ ఆశ్చర్యపోయింది. ప్రొగ్రెస్ రిపోర్ట్‌ను తన పెరెంట్స్‌కు చూపించింది. దీంతో ఈ మార్కులు చూసి వారు కూడా షాక్ అయ్యారు. గుజరాత్ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు దీనిపై స్పందించారు. ఆ మార్కులను సవరించారు. గుజరాతీ పరీక్షలో 200కుగాను 191గా, గణితంలో 200కుగాను 190 మార్కులుగా మార్పు చేశారు. ఈ మేరకు కొత్త ప్రొగ్రెస్ రిపోర్ట్ జారీ చేశారు. తొలుత జరిగిన పొరపాటుపై దర్యాప్తునకు ఆదేశించారు.



## గుంతలను పూడ్చిన ఆటో యూనియన్ సభ్యులు

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలం నుండి బజార్ కొత్తూరు మీదుగా ఉమ్మెడ, మాయాపూర్, బాద్గుణ గ్రామాలకు చేరే రోడ్డును ఆయా గ్రామాలకు చెందిన ఆటో యూనియన్ సభ్యులు బుధవారం రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి పోసి పూడ్చారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఎండి అజీమ్ మాట్లాడుతూ రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నావని అన్నారు. ప్రైవేట్ ఆటోలు తరచుగా రిపేరుకు గురి అవుతున్నాయని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే రోడ్డును బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ కే కలీం. రవీందర్, సద్దాం, సోయల్, సాయిలు, ఇమ్రాన్, ఇంత హజార్, తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా బీజేపీ కార్యకర్తల ప్రచారం

**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలములోని ముషీర్ నగర్ గ్రామములో బుధవారం బీజేపీ మండల కార్యకర్తలు ఉపాధి పని కూలీల వద్దకు వెళ్లి, పార్లమెంటు ఎన్నికలలో పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం గుర్తుకు ఈ నెల 13 వ తారీఖున ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అమలు చేసిన పథకాలు ఏ ప్రభుత్వాలు చేయలేవని, మన దేశం బాగుండాలి, మనం అందరం బాగుండాలంటే బీజేపీ కమలం గుర్తుకే ఓటు వేయాలని వారు కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నక్క రాజేశ్వర్,రామస్వామి,రంజిత్ రెడ్డి,సాయి గౌడ్,దర్పల్లి బాబురావు, సూరినీడ గోపి, కనగందుల గోపి, చిలుక నర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఎదురెదురుగా రెండు వైన్ షాప్ లతో ప్రమాదాలు

- రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

**సైదాపూర్, విశాలభారతి** మండల కేంద్రంలో కనకదుర్గ, నాగేంద్ర వైన్స్ లు ఎదురెదురుగా ఉండడం వలన వాహనదారులు వాహనాలను రోడ్డు మీద పార్క్ చేయడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వాహనాల రద్దీ పెరిగిపోతుండడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో పాటు ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం రోడ్డుపై కారు పార్కింగ్ చేసి వైన్ షాపుకు వెళ్లగా వెనుక నుండి బైక్ వచ్చి కారును గుద్ధి పడిపోగా అటువైపుగా వస్తున్న బొలెరో వాహనం అతని పైనుండి వెళ్లడంతో తీవ్ర గాయాలు అయినాయని తెలిపారు. అతని స్థానికులు అతని 108కు సమాచారం చేసి తరలించారు. ఈ రెండు వైన్స్ల కారణంగానే తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగేంద్ర వైన్స్ కు పర్మిట్ రూమ్ లేనందున పండ్ల మందు కొనుక్కొని రోడ్డు దాటి మద్యం ప్రియులు కనకదుర్గ వైన్స్ పరిమిట్ రూముకు వచ్చి సేవించాలి. రోడ్డు దాటుకుండగా కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. పర్మిట్ రూంలేనీ నాగేంద్ర వైన్స్ కు ఆప్కారి శాఖ ముడుపులు తీసుకొని నడిపిస్తున్నారని పలుమార్లు నాగేంద్ర వైన్స్ మీద ఫిర్యాదు చేసిన ఆప్కార్ శాఖ పట్టించుకోవడంలేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా నాగేంద్ర వైన్స్ ను సీజ్ చేయాలని కోరుతున్నారు.




## చదువుకుంటే విజ్ఞానంతో పాటు ఉపాధి

**వనపర్తి విశాల భారతి:** చదువుకుంటే విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. ప్రభులింగం అన్నారు. వనపర్తి పట్టణంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు శిరీష 461, సెకండ్ ర్యాంకు 460, ద్వితీయ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు సానియా 960, సెకండ్ ర్యాంకు సుష్మా 938 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల యాజమాన్య సభ్యులు ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను శాలువా, భోకెలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభులింగం మాట్లాడుతూ.. విద్యార్థినీ, విద్యార్థులు వృత్తి విద్యను ఎంచుకోవడం వల్ల తొందరగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని కళాశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు బి.రామ్ రెడ్డి, ఎండి.చాంద్ పాష, సిబ్బంది అబ్దుల్ సాదిక్, శ్రీలక్ష్మి, రేణుక లు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత ఏర్పాట్ల పరిశీలన

- జిల్లా ఎస్పీ

**వనపర్తి విశాల భారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, చిట్యాల గ్రామ శివారులో గల మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన రిజిస్టర్ ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు జరిగింది. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ AR వీరారెడ్డి , వనపర్తి డిఎస్పి జై వెంకటేశ్వర రావు వనపర్తి సిఐ నాగభూషణం , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు



శ్రీనివాస్ అప్పలనాయుడు, రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి ఉన్నారు.




## కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలన్నీ గారడీలే

- హామీలు అమలు చేయని కాంగ్రెస్ ను ఓడించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

**కల్వకుర్తి విశాల భారతి** కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలన్నీ గారడీలేనని.. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను ఓడించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా బుధవారం కేటీఆర్ కల్వకుర్తిలో పర్యటించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళ ద్వారా నాయకులు కార్యకర్తలతో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చి వాటి అమలుకు ఏమాత్రం పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ పేగులు మెడలో వేసుకుంటానని అంటున్నడు. జేబులో కత్తెర పెట్టుకునే వాడు దొంగ కాదా? అని అన్నారు. కేసీఆర్ గురుకులాలను స్థాపిస్తే సమర్థవంతంగా నడిపిన గొప్ప ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ అని అలాంటి ప్రవీణ్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చి ప్రజలకు మరింత సేవ చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారని ప్రజలు ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కింద అనేక రిజర్వాయర్లు నిర్మించిన ఘనత కేసీఆర్ దే అని కొనియాడారు. రామ మందిరంతో ఓట్లు అడగడం తప్ప బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, బిజెపి దేశంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేసిందో.. మోడీ సమాధానం చెప్పాలని అన్నారు. తెలంగాణలో మళ్లీ సుపరిపాలన రావాలంటే ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించాలని కేటీఆర్ కోరారు.



## బీజేపీ మోసాలను ప్రజలు గమనించాలి

- మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్

**బాల్కొండ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్ రెడ్డిని గెలిపించాలని మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ అన్నారు. బుధవారం ఆయన బాల్కొండ నియోజకవర్గం కిసాన్ నగర్ పద్మశాలి సంఘం సభ్యులను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్ధతివ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కిసాన్ నగర్ లో పద్మశాలి కల్యాణ మండపం నిర్మించే బాధ్యత తనదే అని అన్నారు. బీజేపీ మోసాలను ప్రజలు గమనించాలని కోరారు. మన అందరం రామ భక్తులమే, రాముడి పేరు చెప్పి బిజెపి ఓట్లు అడుగుతుందని అన్నారు. రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్ర చేస్తుందని అన్నారు.



## మళ్లీ సారే రావాలి.. కెసిఆర్ గెలవాలి

- అడుగు అడుగునా పూలవర్షంతో జన నీరాజనం
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి విశాల భారతి:** మళ్లీ సారే రావాలి.. కెసిఆర్ గెలవాలి అని ప్రజలు నినాదించడం, బిఆర్ఎస్ పార్టీ అన్నా, కెసిఆర్ అన్నా ఆదరణ తగ్గలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం 1,2,3,13,14 పుర వార్డులలో నిరంజన్ రెడ్డి పర్యటించారు. పోచమ్మ గుడి, నడిమిగేరి, రాయిగడ్డ, బ్రహ్మం గారి వీధి, రాంనగర్ కాలనీలో జరిగిన ర్యాలీ జనసంద్రాన్ని తలపించింది వందలాది మంది నాయకులు, కార్యకర్తలు వెంటరాగా ప్రజలు పూల వర్షం కురిపించారు. ప్రజలు స్పందిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కోతలు, మంచినీటి కటకట ఏర్పడ్డదని అభివృద్ధి పనులు ఆగిపోయాయని వాపోయారు. నేడు సంక్షేమం అట్టకెక్కిందని మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని కోరారు. నిరంజన్ రెడ్డి మహిళను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ చెప్పిన 4వేల పింఛన్, ప్రతి మహిళకు 2500, కళ్యాణ లక్ష్మితో పాటు తోలం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు, కె.సి.ఆర్ కిట్టు, యువకులకు నిరుద్యోగ భృతి,గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు,రైతులకు రుణ మాఫీ రైతు బంధు రైతు భీమా ధాన్యంపై బోనస్ అందుతున్నాయా ప్రశ్నించారు. ఏ ఒక్క పథకం అమలు కాలేదని, మిమ్మల్ని ఊడగొట్టుకొని హరిగోస పడుతున్నామని ఈ పార్లమెంట్ ఎన్నికలో మీకు, కెసిఆర్ కి అండగా నిలచి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

- సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన



**మేడిపల్లి,విశాలభారతి:** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ ను గెలిపించాలని సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన అన్నారు.ఈ మేరకు బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ అనేది కేవలం వామపక్ష ఉద్యమాలతోనే సాధ్యవతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కోవడానికి భువనగిరిలో జహంగీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కేవలం మతాన్ని అడ్డుపెట్టుకోని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ చుస్తుందని అందుకె మరోసారి మోడి వస్తే మనుషులు బ్రతకడానికి కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. మేడిపల్లి మండల పరిధిలో నివాసం ఉంటున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఓటర్లు సీపీఎం అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## భువనగిరిలో క్యామ గెలుపు అనివార్యం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కందాడ లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భువనగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ విజయాన్ని కాంక్షిస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాడ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు అనేక వాగ్దానాలు, హామీలతో ఆశ చూపి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నేడు ఆ వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించారని సూచించారు. నాలుగు నెలల కాలంలోనే కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగిన బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు వట్నాల ధనంజయ్ గౌడ్, శ్యామల సురేష్, చెవుల వంశీ, రమేష్, ఆల్దాస్ యాదగిరి, మల్లేష్ గౌడ్, పెద్దింటి సురేష్,వెంకటేష్ యాదవ్, వెంకటాచారి, ప్రణయ్, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్, బిజెపి పార్టీలని ఓడించాలి

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం ఎర్గట్ల మండల కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలకు లోక్ సభ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ప్రజాస్వామ్యంలో మంచి నాయకులను ఎన్నుకునేందుకు ఓటు వజ్రాయుధమని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. బుధవారం ఇంజాపూర్ 14వ వార్డులోని పలు కాలనీల్లో, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. ఓటు విలువ తెలియజేసే అవగాహన స్టిక్కర్స్ ను అతికించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కృష్ణవేణి, శ్రీనివాస్, భార్గవ్, పలు కాలనీవాసులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కు అపూర్వ స్పందన

- అడుగడుగునా ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు..

**వనపర్తి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అడుగడుగున బ్రహ్మారథం పడుతూ అపూర్వ స్పందన ఇవ్వడం గెలుపుకు సంకేతమని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మండలంలోని కడుకుంట్ల పెద్దగూడెం పలు గ్రామాలలో హోరాహోరీగా ప్రచారం సాగింది. ప్రచారంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 25 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీ ప్రజలు గెలిపించాలని, రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు చేసే సంక్షేమ పథకాలకు శ్రీకరం చుట్టినమన్నారు. బడుగు బలహీన వర్గాలకు సమస్యలు, సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో మోడీ చేసింది ఏమీ లేదని అబద్దాల హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రజలను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే భారతదేశం ప్రపంచ పటంలోనే టాప్ జాబితాలో చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి , మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండల పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ మనదే కావాలి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** భువనగిరి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందలని ఆ పార్టీ నేత మూడెడ్ల వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఓటర్లను కోరారు. పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేక అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తుందని మండిపడ్డారు. మతకల్లోలలతో ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న వారికి బుద్ధి చెప్పాలని కోరారు. నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఇబ్రహీంపట్నం



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజలకు అందుబాటులో అండగా ఉంటారని తెలిపారు..



## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**సైదాపూర్ విశాల భారతి** మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బర్త్ డే వేడుకలను ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, జిల్లా నాయకులు గుండారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, పులిహోర పంపిణీ చేశారు. అనంతరం సైదాపూర్ ఎల్లమ్మ గుడిలో మంత్రి పేరు మీద అర్చన చేయించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసరి రఘు,పంతంగి రవీందర్, వీరగోని సదానందం,దాసరి సందీప్ కుమార్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కేంద్ర సాయుధ బలగాలు, పోలీసుల కోసం వసతి ఏర్పాట్ల పరిశీలన

**వనపర్తి విశాల భారతి:** కేంద్ర బలగాలు, కర్ణాటక పోలీస్ సిబ్బంది కోసం జిల్లా ఎస్పీ కే రక్షితమూర్తి పట్టణంలో ప్రవేట్ ఫంక్షన్ హాల్స్ పరిశీలించారు. ఈనెల 13న జరగబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల పోలింగ్ లో బాగా బందోబస్తు కోసం వచ్చే బలగాలు వనపర్తి జిల్లా ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు వచ్చుచున్న కేంద్ర సాయుధ బలగాల వసతి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి బుధవారం పర్యవేక్షించారు. సంఘం ఫంక్షన్ హాల్, గంజిలో గల మార్కెట్ యాడ్ ను మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. బలగాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, సీఐ నాగభూషణం లకు ఆదేశాలు జారీ చేశారు.



## మే 11న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వనపర్తికి రాక

**వనపర్తి విశాల భారతి:** పార్లమెంటు ఎన్నికల నేపథ్యం లో భాగంగా ఈనెల 11న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వనపర్తికి రానుండడంతో
ఆయన పర్యటనలో భాగంగా బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి బుధవారం పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే బహిరంగ సభ, హెలిపాడ్ వద్ద కట్టదుట్టమైన భద్రత ఏర్పాట్లు ఆమె పరిశీలించారు. హెలిపాడ్, సభాస్థలి ప్రాంగణం, గ్యాలరీల ఏర్పాటు,
బందోస్తులో పాల్గొనే పోలీసులకు పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రక్షిత కేమూర్తి మాట్లాడుతూ.. కేంద్ర హోంమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. కేంద్ర హోం శాఖ మంత్రి పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఎస్పీ వెంట వనపర్తి అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీ వీరారెడ్డి డిఎస్పి వెంకటేశ్వరరావు ,వనపర్తి సీఐ నాగభూషణం , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు , స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్, మల్లేష్ వనపర్తి టౌన్ ఎస్సైలు జయన్న, రామరాజు జిల్లా పోలీస్ సిబ్బంది ఉన్నారు

## దాతలు ముందుకు రావాలి

**ఇందల్ వాయి, విశాల భారతి:** ఇందల్ వాయి మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామానికి చెందిన కలిగోట లక్ష్మి 55 అనే మహిళ వేట్టి కూలి పని చేస్తూ జీవనం కొనసాగించేది అకస్మాత్తుగా ఆమె మరణించడంతో ఆమెకు ఎటువంటి ఆధారం లేనందున ఉన్న ఒక కూతురు ఊరిలో వెట్టిచ్చేకిరి చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. దీంతో తీర్మాన్ పల్లి గ్రామంలో ఉన్నటువంటి రజక కులస్తులు ప్రతి ఇంటి నుండి చందాలు వేసుకుని ఆమె అంత్యక్రియలకు చేశారు.లక్ష్మి కూతురు వనజ (25) మతిస్థితి సరిగా లేదు. ఆమెకు ఇల్లు కూడా లేదు. తీర్మాన్ పల్లి వెంకటేశ్వర స్వామి గుడి వెనకాల ఒక చిన్న గుడిసె వేసుకొని జీవిస్తున్న ఆ కుటుంబం లో ఓ పెద్ద విషాదం చోటుచేసుకుంది. ఎవరైనా దాతలు



ముందుకు వచ్చి ఆమెకు సహకరించగలరని వారి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



## న్యాయవాది నందకిషోర్ గుప్తకు ఘననివాళి

- ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

**వనపర్తి విశాల భారతి:** సీనియర్ న్యాయవాది నందకిషోర్ గుప్తా ఎన్నో సేవలు చేశారని ఆయన లేని లోటు తీరనిదని ఎమ్మెల్యే మేఘ రెడ్డి అన్నారు. సీనియర్ న్యాయవాదిగా నోటరీగా ఎందరికో సుపరిచితులని అలాంటి నంద కిషోర్ గుప్త హఠాత్తుగా గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం అందరిని కలిచివేసిందన్నారు. మరణించిన వార్త తెలిసిన వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అక్కడికొచ్చి పార్థ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతిని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, లక్కాకుల సతీష్ తదితరులు ఉన్నారు.






# పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- బిఎల్ఓలు, సూపర్వైజర్లు, సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశం
- మెదక్ పార్లమెంటు పరిధి పటాన్ చెరు అధికారులతో సమీక్ష
- ఈనెల 13న పోలింగ్ నిర్ణీత సమయానికి ప్రారంభించాలి
- సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పటాన్ చెరు, విశాలభారతి:** ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం పటాన్ చెరు మైనారిటీ పంక్షన్ హాల్లో మెదక్పార్లమెంట్ పరిధిలోని పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన బిఎల్వోలు, సూపర్వైజర్లు సెక్టోరియల్ అధికారులు మున్సిపల్ కమిషనర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈవీఎంల కమిషన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. బిఎల్ వోలు వోటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను ఓటర్లకు 100% అందించాలి అన్నారు. ఓటర్ స్లిప్పులు అందించిన వెంటనే ఓటర్ల నుండి రసీదులు తీసుకోవాలని చెప్పారు. బ్రెయిలీ లిపిలో వచ్చే స్టిక్కర్లను బ్యాలెట్ యూనిట్లకు అతికించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాల ఏర్పాటు చేయాలని, వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని ఓటర్లు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో నీడ కోసం షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఒక్క ఓటరు కూడా ఎండలో నిలబడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్యూలైన్ వెంట షెడ్లను, మంచినీళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవోలు, మున్సిపల్ కార్పొరేషన్, కమిషనర్లు ఇందుకు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్లను చైతన్య పరచాలన్నారు. పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే మహిళా సిబ్బందికి బస ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం
సర్వే లైన్స్ సీసీటీవీ నిఘాలో ఉంటుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఏఎన్ఎం, ఆశ వర్కర్ తో, మెడికల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఈవీఎంలు, వివి పాట్లు బియు యూనిట్ల పంపిణీకి రూట్ ల వారీగా అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. మైక్ అనౌన్స్ కూడా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద సమస్యలు తలెత్తకుండా, కౌంటర్లో ఏర్పాటు రూట్ల వారీగా చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సిబ్బంది మొత్తం పోలింగ్ స్టేషన్లకు వెళ్లేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బందికి గ్రామాలలో అవసరమైన భోజనం ఏర్పాట్లను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ముందు రోజు రాత్రి పోలింగ్ రోజు నాణ్యమైన భోజనం, ఫలహారాలు అందించాలని తహసీల్దార్ లు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. 13వ తేదీన పోలింగ్ ప్రారంభానికి ముందే రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మార్పులు నిర్వహించి మాకు లెక్కించి తర్వాత ఈవీఎంలకు వివి ప్యాడ్ లకు బియులకు సీలింగ్ ప్రిసైడింగ్ అధికారులు చేయాలన్నారు. ఎక్కడైనా ఈవీఎంలు మోరాయిస్తే వెంటనే సెక్టోరియల్ అధికారులు, ఈవీఎం నోడల్ అధికారికి సమాచారం అందించాలి. అందుకు అవసరమైన ఈవీఎంలు సెక్టోరియల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం వివరాలను సెక్టోరియల్ అధికారులు తమ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా వివరాలను వెంటవెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న పటాన్ చెరు సెగ్మెంట్ డిఆర్సి ను పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్, ఏఆర్ఓ దేవుజా, సెక్టార్ అధికారులు, బిఎల్ఓ, సూపర్ వైజర్లు, బిఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## గ్యారంటీ పథకాలపై కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

- యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం
- మండలంలోనే నందివనపర్తి గ్రామం నుంచి అత్యధిక మెజార్టీ తీసుకొస్తాం
- కాంగ్రెస్ నేతలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గ్యారంటీ పథకాలపై కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురెస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్ రెడ్డి, స్నేహఅభిషేక్ రెడ్డి లు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం యాచారంమండలంలోని నందివనపర్తి,అయ్యవారిగూడం గ్రామల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడప గడప కు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓటు వేయాలని ప్రచారం చేశారు. రాబోవు ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దదింపాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు చేసిన ఫలితమే అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందన్నారు. తెలంగాణలో 14 పైగా స్థానాలు గెలుపొందుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ, కాంగ్రెస్ పార్టీ నేతలు మూడెడ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రె శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ యాదగిరి, కొంగళ్ల జోగిరెడ్డి, పంది సుధాకర్, కొంగరి లింగం, సాయి కిరణ్ , తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి.

**మేడిపల్లి,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పైళ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 22 డివిజన్ పరిధిలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న హామీలు ఒకటి సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచుతారని చెప్పారు. రాష్ట్రానికి ఇప్పటివరకు కేంద్రం లోని బీజేపీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలోని గ్రామాలు, పల్లెలు, పట్టణాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ సారథ్యంలోనే అభివృద్ధి చెందాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తే మన నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోరంజన్ రెడ్డి, సాయి, మహేందర్,వెంకట్ రెడ్డి సతీష్, సంపత్, గౌతమ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందజేత

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ 10వ వార్డుకి చెందిన గండమల్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యం తో మరణించడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో సీతారామాంజనేయ పొదుపు సంఘం సభ్యుల సహకారంతో 18వేల రూపాయలని వారి కుటుంబ సభ్యులకి అందజేసి అధైర్య పడవద్దని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దాసరి బిక్షం తీగల కిరణ్, దాసరి వెంకటేశం దాసరి గోపాల్ పురం ప్రశాంత్ గండమల్ల రవి, అనిమల్ల అశోక్, మంచాల గణేష్ లు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధి నిధులు

- మాజి మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** నల్గొండ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజి మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 31 వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ యువ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు నిత్యం ప్రజల మధ్యన తిరుగుతూ, ప్రజలకు అందుబాటులో వుండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సూర్యాపేట అభివృద్ధి కోసం నిధులు తీసుకుని వస్తానని చెప్పారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. సూర్యాపేట లో మాజి మంత్రి జగదీష్ రెడ్డి సద్దల చెరువు ట్యాంక్ బండ్ నిర్మాణం తప్ప మరేమి చేయలేదని అన్నారు. సుందరీకరణ పేరుతో పెద్దఎత్తున అవినీతికి పాల్పడినారని విమర్శించారు. సూర్యాపేట పాత జాతీయ రహదారి విస్తరణలో పేదల ఇండ్లు , దుకాణాలు కూల్చివేసి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. తాను సూర్యాపేట ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో సూర్యాపేట నియోజకవర్గం లో పదివేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు ప్రధానమంత్రి పదవులను త్యాగం చేశారని గుర్తు చేశారు. సూర్యాపేట లోని ప్రతి వార్డులో పర్యటించి, వార్డులలోని సమస్యలు పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన 100 మంది బిఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు ఎలిమినేటి అభినయ్, బైరు శైలేందర్, కుంభం రాజేందర్, రెబల్ శ్రీను, చింతమల్ల రమేష్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, సిరివెళ్ల శభరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లు మీకోసం పనిచేస్తా..

- ఈ ఐదు రోజులు నాకోసం పనిచేయండి
- సునీత మహేందర్ రెడ్డి పిలుపు
- లక్ష మెజార్టీతో గెలుస్తాని ధీమా

**విశాలభారతి,కూకట్ పల్లి** ఐదు రోజులు నా కోసం మీరు కష్టపడి పనిచేస్తే,వచ్చే ఐదేళ్లు మీకోసం పనిచేస్తాని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.
కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆమె నియోజకవర్గం పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు..బుధవారం కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధి ఫతేనగర్,బోయిన్పల్లి డివిజన్లలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బడి రమేష్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం తనకు కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సుమారు లక్ష ఓట్ల మెజార్టీతో గెలవనున్నట్లు ఆమె జ్యోస్యం చెప్పారు.. బండి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి 400 సీట్లు గెలుచుకొని రాహుల్ గాంధీ నేతృత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పవనాలు బలంగా వీస్తున్నాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వివరించారు. యువతకు విద్యా ఉపాధి కల్పన హామీ, మహిళలకు స్వయం సమృద్ధి వంటి పథకాలు ఎన్నో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్నాయని స్పష్టం చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కెసిఆర్ కు ఈఎన్నికల్లో ఓటమి తప్పదు అన్నారు. సునీత గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలన్నారు కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పి.నాగిరెడ్డి,రమేష్, పుష్పరెడ్డి, రమాదేవి,రాధా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బిఆర్ఎస్ లకు ఓట్లు అడిగే హక్కు లేదు

**రాకేష్ షట్కార్**



**నారాయణఖేడ్, విశాల భారతి** నారాయణఖేడ్ నియోజకవర్గంలో సురేష్ శెట్కర్ కు అడుగడుగునా నీరాజనం. లోకసభ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ ప్రజలను ఓట్లు అడిగే నైతికత రెండు పార్టీలకు లేదని , ఏం చేశారని మీటింగ్లు పెట్టి మరి ఓట్లు అడుగుతున్నారు అని కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కర్ అన్నారు. ప్రజలను ఓట్లు అడిగే హక్కు కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. నారాయణఖేడ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బలిదానం అవుతున్న యువకులను చూసి సోనియాగాంధీ బిల్లు ప్రవేశపెట్టారన్నా. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాని సాధించి 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాని అన్ని విధాలుగా అభివృద్ధి చెందలేకపోయిందన్నారు. మాజీ ఎంపీ, జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కర్ సారథ్యంలో తెలంగాణ బిల్లుకు సోనియాగాంధీ ప్రవేశపెట్టారన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సురేష్ శెట్కర్ ఎస్సీ, బిసి, మైనారిటీ, అన్ని వర్గాల వారు నీరాజనం పలుకుతున్నారన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. గాలి అనిల్ కుమార్ గాలిలోనే కలుస్తున్నారని విమర్శించారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో సురేష్ శెట్కర్ కు కామారెడ్డి, జహీరాబాద్, అందోల్, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ నారాయణఖేడ్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు అన్నారు.



# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం మండలంలో కొత్తపల్లి, కొప్పూర్,భీమదేవరపల్లి, గాంధీనగర్,మణిక్యపూర్, కొత్త కొండ,గట్ల నర్సింగపూర్, గ్రామంలో ఆయా గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముల్కనూర్ లో అయా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులను పరామర్శించి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసానించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఉస కోయిల ప్రకాష్, ఆదరి రవి,కొలుగురి రాజు,డా. తిరుపతి, గజ్జెల సురేష్,శ్రీకాంత్,అనిల్,శిఖ బాబు, సురేష్,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల వద్ద కాంగ్రెస్ ప్రచారం

**ధర్పల్లి విశాల భారతి,:** ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మాట్లాడుతూ.. గత నాలుగు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంపు వంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, సుభాష్, చెలిమెల నర్సయ్య, చెలిమెల శ్రీనివాస్, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుంట గంగాధర్,గణేష్, బాపూరావు, గంగాదాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# భీమ్‌గల్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి భీమ్‌గల్ మండలం కంచుకోట. అలాంటి ప్రాంతం నుండి అని వర్గాల ప్రజలు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్నారు. బుధవారం మెండోర గ్రామం నుండి రెడ్డి సంఘం సభ్యులు,యూత్ సభ్యులు అలాగే భీమ్‌గల్ పట్టణ కేంద్రం నుండి 6,7వ వార్డ్ బీఆర్ఎస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య,డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు నాగేంద్రబాబు, పల్లె శేఖర్, కొరాడి లింబాద్రి,శ్యామ్,సుంకరి సురేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**నాచారం, విశాలభారతి:** మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ సాయి బాబా నగర్ బూత్ నంబర్ 35,36,37 లల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బంక వెంకటేష్ ,దామోదర్ ,గౌస్ తదితరులు పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ తోనే దేశ ప్రగతి

- కాంగ్రెస్ గెలిస్తేనే దేశానికి మంచి రోజులు
- పదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ చేసిందేమీ లేదు
- మెదక్ ఎంపీగా నీలం మధు గెలవాలి
- 9 న నర్సాపూర్ కి రాహుల్ గాంధీ
- లక్షలాదిగా రండి.. సభను సక్సెస్ చేయండి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**పటాన్ చెరు,విశాలభారతి:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం నర్సాపూర్ లో రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లను ఏఐసిసి పర్యవేక్షకులు సురేష్, మెదక్ పార్లమెంట్ పరిశీలకులు విశ్వనాథ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. రాహుల్ గాంధీ దిగే హెలిప్యాడ్ పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈ నెల 9న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పాల్గొనే బహిరంగ సభకు లక్షలాదిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం దుబ్బాక నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. దేశంలో మోదీ విభజన రాజకీయాలు చేస్తే, రాష్ట్రంలో కెసిఆర్ తెలంగాణను అవినీతికి కేరాఫ్ గా మార్చడంతో పాటు అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మళ్లీ భారత్ అభివృద్ధి బాటలో పయనిస్తుందని తెలిపారు. మహానేత ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు స్థానంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు అగ్రకులాల అభ్యర్థులకు పోటీ చేసే అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీ బిడ్డ నీలం మధుకు అవకాశం ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డి సిద్దిపేట కలెక్టర్గా రైతులకు చేసిన అన్యాయాన్ని ఈ ప్రాంత ప్రజలు మరచిపోలేదన్నారు. ఇక బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘునందన్ రావు దుబ్బాక ఉప ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి కేంద్ర నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి మాయ చేశారని ఆరోపించారు. రఘునందన్ రావు ఉప ఎన్నికల్లో గెలిచి దుబ్బాక నియోజకవర్గానికి ఒరగబెట్టింది శూన్యమన్నారు. ఈ ఎన్నికల్లో ఎంపీగా నీలం మధును గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకువచ్చి దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తాడని భరోసా ఇచ్చారు. జైల్లో పడిన కవితను కాపాడుకోవడానికి కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని, కేసీఆర్ బిజెపితో చీకటి ఒప్పందం చేసుకున్నారని, ఎన్నికలలో ఆ పార్టీకి లాభం చేకూరేలా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మెదక్ గడ్డ నుంచి ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించి ఎంతో అభివృద్ధి ని చేశారని చెప్పారు. అలాంటి గడ్డపై నుంచి 25 ఏళ్ల తర్వాత నీలం మధు గెలుపు ద్వారా కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని స్పష్టం చేశారు. పార్లమెంట్ పరిధిలో ని నేతలంతా భారీ జన సమీకరణ చేసి రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యా నారాయణ, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నియోజకవర్గ ఇంచార్జిలు ఆవుల రాజీ రెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, గాలి రెడ్డి, మోహన్ రెడ్డి, పద్మారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేసే నాయకుడినే గెలిపించండి

- శ్రీ గణేష్

**విశాలాభారతి,కంటోన్మెంట్ :**కంటోన్మెంట్ ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడు,వాటి పరిష్కారానికి కృషి చేసే నేతను గెలిపించాలని కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుదవారం 6వ వార్డు బోయిన్పల్లి లోని నందమూరి నగర్, సీతారంపురం లో ఇంటింటికి పాదయాత్ర నిర్వహించి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఏ పదవి లేకుండా గత 15 సంవత్సరాలుగా నిత్యం ప్రజల మధ్య ఉండి సమస్యలను పరిష్కారం కోసం పని చేయడం సంతృప్తిని చ్చిందన్నారు. ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీగణేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కంటోన్మెంట్ ఏడో వార్డులో ప్రచారం**

స్థానిక 7వార్డ్ లోపరిధిలోని వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో శ్రీ గణేష్ భేటీ అయ్యారు. తన గెలుపు కోసం సహకరించాలని సూచించారు. ఎస్బీహెచ్ కాలనీ పార్క్ లో పాపారావు,బోస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు..

కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా తనను , మల్కాజ్గిరి ఎంపీగా కట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల్,ఎన్నికల అబ్సర్వర్ లక్ష్మణ్ రావ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

- పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి నీలం మధు

**పటాన్ చెరు,విశాలభారతి:**మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షంలో పలువురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం చిట్కుల్ లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, సంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు మంజలి దస్తగిరి, నాయకులు మంజలి హనుమంతు, సుధా మాస్టర్, శ్యామ్, రవి, వేణు, శివన్న పాటు మరో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎంపీ అభ్యర్థి నీలం మధు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# మైనార్టీల అభివృద్ధి చేసింది కెసిఆర్


- మల్కాజిగిరిలో కేటీఆర్ ఎన్నికల ప్రచారం

**విశాలభారతి,మల్కాజిగిరి:**ముస్లీమ్ మైనార్టీల అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మౌలాలి డివిజన్ బంజారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముస్లిం మైనార్టీ మీటింగ్ కు ఆయన ముఖ్య అతిదిగా హాజరై మైనార్టీ కోసం ఈ ప్రభుత్వం ఏం చేయండి లేదని ఏద్దేవా చేశారు..ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని,నమూనా బ్యాలెట్ లో నాలుగోవ వరుసలో రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ , కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి , సబితా అనిల్ కిషోర్ గౌడ్,మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరుశురాంరెడ్డి,రావుల అంజయ్య,జేఏసీ వెంకన్న, అమీనుద్దీన్,జీకే హనుమంత రావు,చిన్న యాదవ్, ఇబ్రహీం, ఉస్మాన్, ఖలీల్ భాయ్, ఉపేందర్ రెడ్డి, ఢిల్లీ పరమేష్,లక్ష్మణ్ యాదవ్,వెంకటేష్ యాదవ్, మోసిన్, ఆతిక్ పాష,ఆరీఫ్ , రెహమత్,చాంద్ పాషా ,జావేద్, డైమండ్ షేక్,ముస్లిం సోదరులు మహిళలు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంటు అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- డాక్టర్ వంశ తిలక్

**విశాలభారతి,కంటోన్మెంట్ :**కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి గెలుపు తధ్యమని అభ్యర్థి వంశ తిలక్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలు ఉప ఎన్నికల్లో భిన్నమైన తీర్పునిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వర్గీకరణ అంశం తమకు కలిసి వస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ఈ ఎన్నికల్లో తమను విజయానికి చేర్చుతాయని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన వైద్యుడిగా 40 ఏళ్లు సేవ చేశానని, సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపేందుకు రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని తనకు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప ఎన్నికల్లో ఓటర్లు మార్పుకు



శ్రీకారం చుట్టుతారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. చాప కింద నీరు లాగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వంశీ తిలక్ గెలుపు తనదేనని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులపై ప్రజలకు నమ్మకం లేదని, ఒకరిది వారసత్వ రాజకీయం కాగా మరొకరిది ఊసరవెల్లిలా రంగులు మార్చే రాజకీయమని ఆరోపించారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి అమలు చేసే బాధ్యత బిజెపిదే అని స్పష్టం చేశారు.



# హస్తం గుర్తుకే ఓటేద్దాం..కాంగ్రెస్ పార్టీ నే గెలిపిద్దాం

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకటి పల్లి, విశాలభారతి:**చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్ గౌడ్, టి.నరసింగరావు, భాస్కర్, ప్రదీప్ రెడ్డి, యాదగిరి, సంతోష్ బిరాదర్, రఘు, ఖదీర్ పాషా, మనోహర్ రెడ్డి, జైహింద్, రెడ్డి, సోమయ్య, ప్రసాద్, రామ్ రెడ్డి, సత్యనారాయణ, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకరాళ్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యం

- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి , విశాలభారతి:**



మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానపరిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని కూకట్ పల్లి మున్సిపాలిటీ నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి ఓటర్లు డబ్బులు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని, వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్నం సునీతా మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా సేవలందించారు. అసలు నిజంగా పట్నం సునీతా మహేందర్ రెడ్డి పక్కా లోకల్ అన్నారు. రాజేందర్ 2001 నుంచి 2021 వరకు ఇరవై ఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదని అన్నారు. 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చావా అని ప్రశ్నించారు? ఏం చేశావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతాన్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు మీకు లేదని, రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు, నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారని, కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా అన్నారు. కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ ఈటలకు పదవి, పరపతి తప్ప తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదని రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో ఎస్సీ, ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు. మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు, గాడిద గుడ్డు తప్ప మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతకును లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# కమలం పువ్వు గుర్తుకు ఓటు వేద్దాం

- ఈటల రాజేందర్ ను గెలిపిద్దాం.
- వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్ పల్లి, విశాలభారతి :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఫిరోజ్ గూడ లోని అన్ని కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అన్ని చోట్ల ఈటల రాజేందర్ కు ప్రజల నుండి మద్దతు లభిస్తుందని అన్నారు. ప్రజల స్పందన చూసి ఓర్వలేకనే ఈటల రాజేందర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని అన్నారు. బ్యాలెట్ పేపర్ లో క్రమసంఖ్య 02 కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీమ్, ట్రస్ట్ ఫతేనగర్ వారి ఆధ్వర్యంలో ఫిరోజ్ గూడ శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సుబ్రమణ్యం నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా,విశాలభారతి:** ఎస్ రావు నగర్ డివిజన్ పరిధి లోని సుబ్రమణ్యం నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి డ్రైనేజీ పొంగి ఇంట్లోకి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.వెంటనే ఈఈ మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ ద్వారా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి రాజీ రెడ్డి ,రహీమ్ ,సాయి రెడ్డి, కాలనీ వాసులు నాగేందర్, శ్రీహరి గౌడ్ ,దాసు ,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని పేరూరు గ్రామపంచాయతీలో పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# జోరుగా బిజెపి నాయకుల ప్రచారం

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ 98వ బూతులో బిజెపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాలని కోరుతూ బిజెపి 98వ భూత్ అధ్యక్షులు భానుక ఉదయ్ సేన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు భువనగిరి పార్లమెంటు ఎస్సీ మోర్చా ఇంచార్జ మాస శ్రీనివాస్ లు ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకి వివరిస్తూ భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డా.బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బు శేఖర్, జనగాం శైలేష్ గౌడ్, సూడి ధర్మేందర్ రెడ్డి, నరుకూరి శివ, మణిపురి గౌతం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కంచర్ల కృష్ణారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**పాలకీడు, విశాలభారతి:** మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం లో బి ఆర్ యస్ కార్యకర్తలు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలవడం ఖాయం,హుజూర్నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలంలో కూడా బిఆర్ఎస్ పార్టీ కంచర్ల కృష్ణారెడ్డి కె మెజార్టీ వస్తుంది, హుజూర్ నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. ఓటర్లు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్నీ మరిచిపోయిందని కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అంటూ ప్రజలే విసిగిపోయారని అన్నారు,ఆరు గ్యారెంటీలు పది హామీలు అమలు మరచిపోయిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే సరైన బుద్ధి చెప్తారని,అది కూడా ఎన్నో రోజులు లేదని అన్నారు,ఇంటింటి ప్రచారానికి వెళ్లిన తర్వాత ప్రజలే చెప్తున్నారని తమకు ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులైనా ఏటువంటి లబ్ది పొందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో పాలకీడు మండల ఇంచార్జ్లు, మరియు బి ఆర్ యస్ గ్రామ అధ్యక్షులు, మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పండి

- ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ
- కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, విశాలభారతి:** బీజేపీ, బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బుధవారం మండలంలోని బొమ్మెర, గూడూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జనం ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..5 నెలల కాంగ్రెస్ పాలనను చూసి ఓర్వలేకనే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల విమర్శలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పదేళ్లుగా దేశాన్ని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేశాయని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ ప్రభుత్వం.. నిరుద్యోగులను మోసం చేసిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేశామని అన్నారు. మహిళలు స్వేచ్ఛగా బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో వారు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ, 500కే సబ్సిడీ గ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఆగస్టు 15 వరకు అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమన్నారు. బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ భూ బకాసురుడని, వర్ధన్నపేట నియోజకవర్గంలో భూములు ఆక్రమించుకుంటేనే అక్కడి ప్రజలు పాతాళానికి తొక్కారని అన్నారు. మరోమారు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో భూములను ఆక్రమించుకునేందుకు కుట్రలు చేస్తున్నాడని, ఆ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని రిజర్వేషన్లను రక్షించుకునేందుకు రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు బీజేపీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఆ పార్టీ మండల గిరగాని కుమారస్వామి గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సిపిఎం మండల నాయకులు సోమ సత్యం, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి మాధవరావు, పార్టీ బొమ్మర అధ్యక్షుడు బత్తిని సురేష్, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా నాయకులు జలగం కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కంటోన్మెంట్ బీజేపీ,కాంగ్రెస్ అడ్రెస్ గల్లంతు ఖాయం

- శ్రీధర్ రెడ్డి
- విజయఢంకా పై ధీమా
- దేఖ్ లేంగే అంటు గులాబీ నేతలు సవాల్

**విశాలాభారతి,కంటోన్మెంట్ :** ఎన్నికలు జరగనున్న ఈ ఐదు రోజులు కీలకమని,ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపే ఏకైక ఎజెండాగా ముందుకు సాగాలని గులాబీ శ్రేణులకు కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. 5 రోజులు కష్టపడితే 5 ఏళ్ల పాటు నివేదిత సాయన్న ప్రజలకు సేవ చేస్తారని వెల్లడించారు. గత ఎన్నికల కంటే రెట్టింపు మెజార్టీ సాధించడమే లక్ష్యమని అందరు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని డ్రీమ్ ల్యాండ్ గార్డెన్స్ లో బీఆర్ఎస్ బూత్ లెవల్ మీటింగ్ ను నిర్వహించారు. రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇక కంటోన్మెంట్ లో కాంగ్రెస్, బీజేపీల అడ్రస్ గల్లంతేనని తేల్చిచెప్పారు. కేసీఆర్ చేసిన మంచి పనులు, దివంగత ఎమ్మెల్యే సాయన్న ప్రజాసేవ అన్నీ కలిసి నివేదిత విజయానికి దోహదం చేస్తాయని రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మల్కాజ్ గిరి ఎంపీ స్థానంతో పాటు కంటోన్మెంట్ లోనూ గులాబీజెండా ఎగరేస్తామని తేల్చిచెప్పారు.

**సాయన్న దీవెనలు,ఎమ్మెల్యేల మద్దతు కలిసి వస్థాయి.**

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నక,ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డితో పాటు తాను కూడా అండగా ఉన్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మచ్చలేని నాయకుడు దివంగత ఎమ్మెల్యే సాయన్న అని కొనియాడారు. సొంత బిడ్డల కోసం కూడా ఆలోచించకుండా కంటోన్మెంట్ ప్రజల కోసం పాటుపడితన గొప్ప నాయకుడు సాయన్న అని కొనియాడారు.. అలాంటి మహానుభావుడి కుమార్తె నివేదితను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసర ముందన్నారు.కాంగ్రెస్ కు నేతలు, క్యాడర్ లేరని.. బీఆర్ఎస్ కు సముద్రమంత విశాలమైన గులాబీ కుటుంబసభ్యులున్నారని వెల్లడించారు. గులాబీ సైనికుల్లా శ్రమిస్తున్నారని, నివేదిత గెలుపు పక్కా అని మర్రి రాజశేఖర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గులాబీ పార్టీకి మూలస్తంభాలు క్యాడరేనని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో గులాబీశ్రేణుల క్రుషి ఫలితంగానే లాస్యనందిత విజయం సాధించారని గుర్తుచేశారు.ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన సాయన్నకు తాను కుమార్తెగా పుట్టడం తన అద్రుష్టమన్నారు. సాయన్న, లాస్యనందితలాగే.. తనను కూడా ప్రజలంతా ఆశీర్వదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ప్రజలంతా సాయన్న కుటుంబసభ్యులేనన్నారు. కంటోన్మెంట్ ప్రజలు కూడా తనను సొంత ఆడబిడ్డలా భావించి మద్దతు పలకాలని అందరికీ నివేదిత విన్నవించారు. ముఖ్యంగా తన గెలుపు కోసం శ్రమిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి, రావుల శ్రీధర్ రెడ్డికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బీఆర్ఎస్ బూత్ లెవల్ మీటింగ్ కు అనూహ్య స్పందన లభించింది. గులాబీశ్రేణుల నినాదాలతో మీటింగ్ హాల్ హోరెత్తింది. పోరాటమన్నది కొత్తకాదే అన్న పాటకు నేతలంతా కదం తొక్కారు. ఈ సందర్భంగా గులాబీశ్రేణులంతా జై కేసీఆర్ నినాదాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమం లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాం కుమార్, లోక్ నాథ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, ఆకుల హరితో పాటు పలువురు గులాబీ ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళానేతలు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి విజయాని కై బాటలు వేస్తున్న బిజెపి

- సిపిఐ ధనుంజయ నాయుడు వ్యాఖ్య



**పాలకీడు, విశాలభారతి:** బిజెపి పార్టీ చేసిన తప్పులే ఇండియా కూటమికి శ్రీరామరక్షగా మారనున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల కాలంలో సాధించిన విజయాలు చిన్నవే అయినప్పటికీ పదే పదే ప్రచారం చేసుకోవడం అవసరానికి మించి పత్రిక ప్రకటనలు టీవీ ప్రకటనలు గుప్పించడం ఫేకు యూనివర్సిటీని తయారు చేసి తప్పుడు ప్రచారాలు చేయడం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేటర్ శక్తులకు కట్టబెట్టడం ఎలక్ట్రోరల్ బాండ్ కుంభకోణంలో ఇరుక్కోవడం రైతులను మరియు వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు నల్ల చట్టాలు తేవడం అవి అమలు చేయలేక దేశ రైతులకు క్షమాపణ చెప్పడం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించలేకపోవడం, ఉద్యమిస్తున్న రైతులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం వందల మంది రైతుల ప్రాణాలు తీయడం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించడం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పది సంవత్సరాల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 6 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయడంలాంటి చర్యల వల్ల దేశవ్యాప్తంగా రైతుల్లో వ్యవసాయ కూలీల్లో నిరుద్యోగుల్లో బిజెపి పట్ల తీవ్ర వ్యతిరేకతరావడం వల్ల ఇండియా కూటమికి సానుకూలంగా మారింది అని ఆయన అన్నారు 400 సీట్లు గెలుచుకుంటామని ఆర్భాటగా ప్రకటించడం, అందులో కనీసం సగం కూడా గెలవలేని పరిస్థితిల్లో నిరాశ నిస్పృహలతో ఇతర మతస్తుల మీద ఇతర పార్టీల మీద అక్కస్సుతో మాట్లాడుతున్నారని ఇండియా కూటమి అధికారం లోకి వస్తే మహిళల మేడలలో మంగళసూత్రాలు కూడా గుంజుకుంటారన్న బాధ్యతారహితమైన ప్రకటనలు చేస్తున్నారని అన్నారు.



# సమస్యని పరిష్కరించండి

**చిట్యాల, విశాలభారతి:** చిన్న వర్షానికే కుంటల మారుతున్న వెలిమినేడు అండర్ పాస్ బ్రిడ్జి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని బ్రిడ్జి నుండి దారిలేక హైవే పైనుండి వెళ్లడం వల్ల ప్రమాదాలకు గురైతున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కూనూరు గణేష్ అన్నారు. అండర్ పాస్ బ్రిడ్జి సమస్యపై జీఎంఆర్ సంస్థకు గతంలో పలుమార్లు చెప్పిన నామమాత్రంగానే పనులు చేయడం జరిగింది. ముందు వచ్చేది వర్షాకాలం కాబట్టి అప్పుడు సమస్య ఇంకా తీవ్రంగా మారుతుంది. అధికారులు పట్టించుకోని ఈ యొక్క సమస్యకు శాశ్వత పరిష్కారం చేసే విదంగా చూడాలని డిమాండ్ చేశారు.



# తొర్రూరులో కావ్య గెలుపు కోసం ఇంటింట ప్రచారం

**తొర్రూరు, విశాలభారతి:** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణ కేంద్రంలో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం 14వ వార్డులో పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,2వ వార్డులో తూనం రోజా ప్రభుదాస్ ల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలని,కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మామిడాల తిరుపతిరెడ్డి, తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,2వ వార్డు అధ్యక్షుడు నల్లపు రాజు,నాయకులు తూనం శ్రావణ్ కుమార్, కోటగిరి సుదర్శన్, రఘునాథ రెడ్డి, సురేందర్ రెడ్డి, బొంపెల్లి లక్ష్మణ్ రావు, మార్క అరుణ్ కుమార్, పనికిర రమేష్, చిదిరాల శ్రీనివాస్, పుట్ట రాజు, భరత్, ఆదిత్య, రవి, అమల, సాయిరెడ్డి, సుధాకర్, రమేష్, శ్రీకాంత్, కుమార్, శ్రీను, లలిత, శ్రీలత,అనిత, మహేశ్వరీ, యశోద, రాణి, సుధాకర్, ఉపేందర్, ఉప్పలమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన గుండాల నర్సయ్య

- ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



**తొర్రూరు, విశాలభారతి:** నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ కు సేవలందించిన సీనియర్ రాజకీయ నాయకుడు దళిత రత్న గుండాల నర్సయ్య సొంత గూటికి చేరారు.మూడేళ్ల క్రితం బీఆర్ఎస్ లో చేరిన ఆ పార్టీలో ఇమడలేకపోయారు.కాంగ్రెస్ కార్యకర్తల కోరిక మేరకు నరసయ్య తిరిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో నర్సయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు పంజాల ఉపేందర్ లు కాంగ్రెస్ లో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సయ్య సతీమణి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యురాలు గుండాల యాకాంత సైతం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నరసయ్య కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పని చేశారు.కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా, కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా , తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా, కాంగ్రెస్ మండల కార్యదర్శిగా పనిచేశారు. దళిత వర్గాల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా వ్యవహరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంబేద్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయడంలో గుండాల నరసయ్య కీలక పాత్ర వహించారు.ఆయన సేవలను గుర్తించిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న పురస్కారాన్ని ప్రకటించింది. రియల్ అంబేడ్కరైట్, సేవా రత్న పురస్కారం, డాక్టర్ అంబేద్కర్ నేషనల్ పురస్కారం వంటి అవార్డులు ఎన్నో నర్సయ్య ను వరించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి వివిధ హోదాల్లో సేవలు అందించానని, కాంగ్రెస్ లో చేరడం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని తెలిపారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని, లోక్సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# రాజ్ నాథ్ సింగ్ బహిరంగసభను విజయవంతం చేయండి

**తొర్రూరు, విశాలభారతి:** బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కాంక్షిస్తూ రేపు తొర్రూరు పట్టణంలో స్థానిక నితిన్ ఫౌండేషన్ ప్రక్కన గ్రౌండ్ లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్ర రక్షణ మంత్రి వర్యులు రాజ్ నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని బీజేపీ శ్రేణులు, అభిమానులు, యువకులు, రైతులు, మేధావులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం లో ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల ధశమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా నాయకులు కొలుపుల శంకర్,దొంగరి మహేందర్,రంగు రాములు, సాయిని ఝాన్సీ,అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు




# దుబ్బాకలో దుమ్మురేపిన నీలం

- జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం
- రెపరెపలాడిన కాంగ్రెస్ పార్టీ జెండాలు
- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు
- జోరుగా కార్నర్ మీటింగులు, ర్యాలీలు, రోడ్ షోలు
- ప్రచారంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

**పటాన్ చెరు(దుబ్బాక), విశాలభారతి :** కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గంలో బుధవారం ప్రచారం నిర్వహించి హోరెత్తించారు..దుమ్మురేపారు.. దుబ్బాక నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నీలం మధు ప్రచారం జోరుగా సాగింది. రోడ్ షోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగులు దుబ్బాక నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగాయి. రాయపోలు మండలం అంబేద్కర్ చౌరస్తా నుంచి పలు కాలనీలు, సెంటర్ల మీదుగా రోడ్ షో కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం, మత్స్యకారులు వినూత్నంగా చేపల వలతో ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచార రథంపై దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చేరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. రాయపోల్ కాంగ్రెస్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, గాల్ రెడ్డి, రాయాపోల్ మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**దౌల్తాబాద్ లో నీలం ప్రచారం..జన నిరాజనం..**

మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ లో చేపట్టిన ప్రచారానికి జన నీరాజనం పలికారు. రాయపోలు నుంచి దౌల్తాబాద్ కు చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచారం రోడ్ షో కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ లో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ప్రచార రథంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, స్థానిక ఎంపీటీసీ ఆది వేను,మద్దుల సోమేశ్వర్ రెడ్డి,గాల్ రెడ్డి,మామిడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నీలం మధును గెలిపిద్దాం..రాహుల్ కు గిఫ్ట్ ఇద్దాం..**
**- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి**

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇవ్వాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పిలుపునిచ్చారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా రాయపోల్ కార్నర్ మీటింగులో ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడారు. దేశం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ మండుటెండలో దేశమంతా 4500 కిలోమీటర్లు నడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉత్తర భారతదేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ వేవ్ ఉందని ఇంటలిజెన్స్, సర్వేలు చెబుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో కూడా మెజారిటీ ఎంపీ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే దుర్మార్గ పాలనను తుద ముట్టించామో..ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా ముగించేందుకు శ్రమించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఒకప్పుడు రాజకీయాలు వేరు, ఇప్పటి రాజకీయాలు భిన్నంగా ఉన్నాయని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే బిసి యువనేత నీలం మధు ముదిరాజ్ కు మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు.

**ఆలోచించి ఓటెయ్యండి..గెలిపించండి**
**- ఎంపీ అభ్యర్థి నీలం మధు**

భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, ఉద్యోగాలలో పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు అన్నారు. రైతుల కన్నీళ్ళకు కారకుడైన వ్యక్తి కావాలో.. ప్రజల కోసం సేవ చేస్తున్న వ్యక్తి కావాలో ఆలోచించి ఓటు వేయాలని అని ఆయన కోరారు. రాయపోల్, దౌల్తాబాద్ కార్నర్ మీటింగులలో నీలం మధు మాట్లాడారు. గరీబోళ్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిలబడితే,బిజెపి మాత్రం ఆదాని, అంబానీల కోసం పనిచేస్తోందన్నారు. దేశంలో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్న బిజెపి ఈ సారి అధికారంలోకి వస్తే ధరలు ఆకాశాన్ని అంటుతాయని తెలిపారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, ఉపాధి కూలీలందరికీ మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఉపాధి కూలీలందరికీ 365 రోజులు పని కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు కూడా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్న వారు ఇందిరమ్మ హాయంలో ఇండ్లు, భూములు, పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి బాటలు వేసిన విషయాలను గుర్తించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించండి..మెదక్ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని నీలం మధు పేర్కొన్నారు.







## కాంగ్రెస్ గూటికి చేరిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులి

**కోదాడ, విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ పదవికి, సభ్యత్వానికి రాజీనామా చేసి కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం చందు నాగేశ్వరరావు మాట్లాడుతూ సొంత గూటికి చేరుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. వీరితో పాటు కౌన్సిలర్ వంటిపులి రామ, శ్రీను తో పాటు 500 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీలో చేరారు.



## పోరాటం చేసి గెలూస్తామని ఎమ్మెల్యే యశస్విని నిరూపించింది

**పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి**

**దేవరుప్పుల, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో విస్తృతంగా పర్యటించి వరంగల్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ఓటున భ్యర్థించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి. ఈ సందర్భంగా మహిళలు కోలాటలు ఆడుతూ ఘనంగా స్వాగతించారు. వాడవాడలా తిరిగి అందరినీ ఓటున భ్యర్థించింది. అనంతరం మహిళలతో కలిసి కోలాటాలు ఆడారు.పిల్లలతో కలిసి ఫోటోలు దిగారు.ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గం అంటేనే పోరాటాల గడ్డఅని,మరి అలాంటి పోరాటాల గడ్డమీద పుట్టిన వారసత్వాలు కూడా పోరాటాలు చేస్తారని,అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా యశస్విని గెలిచి నిరూపించిందని, మీ అందరి సహకారంతో ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని,మన నియోజకవర్గన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని,మీ అందరికి అండగా ఉంటానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని,కళ్ళబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్షాల మాటలు నమ్మకండని,కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వెయ్యండని,రాహుల్ గాంధీని దేశ ప్రధాని గా గెలిపించే బాధ్యత మనందరిదని,కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి సాధ్యమని,అన్ని రకాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని,కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తే దేశాన్ని కూడా అభివృద్ధి చేసుకుంటామని,కడియం కావ్య రెండో నెంబర్ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించండని,రాబోయే ఎన్నికల్లో పల్లె పల్లెన కాంగ్రెస్ జెండా ఎగరాలని,మీరూ అందరూ కలిసికట్టుగా కష్టపడండని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసారపు ధర్మా రెడ్డి, ఉప్పుల సురేష్ బాబు,బోనగిరి యాక స్వామి, ఓడ పెల్లి రవీందర్,తోట కూరి పాండు కృష్ణ,రెడ్డి రాజుల రమేష్, మోలుగూరి రమేష్,పులి గిల్ల వెంకన్న,బీసీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్,ఇనుముల నాగరాజు, దావేర అనిల్,గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు,మాసం పెల్లి మహేందర్,లీనా రెడ్డి, వరికెలా రతన్ జీ,రాజేందర్, సోమనర్సయ్య,మండల మహిళా అధ్యక్షురాలు మాలతి రెడ్డి,సీనియర్ నాయకులు,పార్టీ ముఖ్యనాయకులు,యూత్ నాయకులు, మహిళ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఆవు మృతి



**దేవరుప్పుల, విశాలభారతి:** సింగరాజు పల్లి గ్రామంలో బోయిని సోమయ్య కు చెందిన ఆవు బంజర స్టేజి సమీపంలో వారి వ్యవసాయ బావి వద్ద సాయత్రం నిన్న కురిసినా అకాల వర్షంతో పాటుగా పిడుగు గుర్రై మృతి చెందింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆడుకోవాలని బాధితుడు కోరారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

**గత ఎన్నికల కేసుల్లో సంబంధం ఉన్న పాత నేరస్థులు,రౌడీ షీటర్స్ ల కదలికలపై నిఘా**



**నల్లగొండ, విశాలభారతి:** పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడం తో జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా యస్.పి చందన దీప్తి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు జిల్లా పోలీసు కార్యాచరణ రూపొందించి, నిఘా పెంచి అన్ని కోణాల్లో దృష్టి సారించిందని,ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 693 మంది గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు,రౌడీ షీటర్స్ లను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికల పై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఏన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుట కు జిల్లాలో 1677 పోలింగ్ కేంద్రాలకుగాను గతంలో జరిగిన ఎన్నికల్లో అల్లర్లు, గొడవల ఆధారంగా 313 సమస్యాత్మకం పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి,ఈ సమస్యాత్మక గ్రామాలను సిబ్బంది విధిగా పర్యటిస్తూ గ్రామాల పై దృష్టి సారిస్తూ ఎన్నికల రోజు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కేంద్ర సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీసు సిబ్బంది సమన్వయంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లను సందర్శిస్తూ ప్రజల్లో భరోసా కలిగించే విధంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తు చైతన్యం కల్పిస్తున్నామని, ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.



## ఆర్ ఎంపీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది

**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ, విశాలభారతి:** ఆర్ ఎం పీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాయలంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షులు భూతం శ్రీనివాస్ తో పాటు పలువురిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఆర్ఎంపీ, పీఎంపీ లకు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు మధ్యలో [illegible]యిన ట్రైనింగ్లను తిరిగి ఏర్పాటు చేయించాలని, ఆర్ఎంపీలపై జరగుతున్న దాడులపట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల క్రమశిక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్సీ వెంకటప్పయ్య, ఆర్గనైజర్ సెక్రటరీ రవిబాబు, ఆయా మండలాల అధ్యక్షులు ఉపేందర్, కాంతారావు, శ్రీశైలం, నవీన్, భాస్కర్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్,బిజెపి పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయింది

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని చౌడుర్, సింగరాజు పల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందని, రాబోయే కాలం బిఆర్ఎస్ పార్టీదే అని, బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే రైతులు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హామీలు నెరవేర్చక కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, ఎన్నికల సాకుతో కొత్త నాటకం ఆడున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి, జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం, పిఏసిఎస్ చైర్మెన్ లింగాల రమేష్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ, మాజీ సర్పంచ్ కొమ్ము రాములు, రచ్చ ఎల్లప్ప, కత్తుల. సోమిరెడ్డి, అన్నారపు యాదగిరి, ఆయా గ్రామాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బానిస బ్రతుకులు మారాలంటే బీఎస్పీ తోనే సాధ్యం

**వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి పంజా కల్పన**

**దేవరుప్పుల, విశాలభారతి:** భారతదేశానికి స్వాతంత్రం లభించి 76 ఏళ్లు పూర్తవుతున్న ఇప్పటికీ బహుజనుల బ్రతుకులు మారలేదని వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ ఎంపీ అభ్యర్థి పంజా కల్పన అన్నారు. దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం బస్టాప్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, షేక్ బంధగీ స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించి పోస్టల్ బ్యాలెట్ నమూనాలోని 3వ, నెంబర్ పై ఉన్న ఏనుగు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస బ్రతుకులు మారాలన్నా అణగారిన బ్రతుకుల్లో వెలుగులు ఉండాలన్నా అది బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమౌతుందని,రాజ్యాంగం సరిగ్గా అమలు కావడం లేదని, ధనికులు పెత్తందారులుగా మారి పేదల కష్టాన్ని జలగళ్ల పీలుస్తున్నారని,ఉపాధి, మౌలిక వసతులు కల్పించడంలో గత పాలకులు విఫలమయ్యారని, పేదల బతుకులు మారి సమాజంలో సమానత్వం ఏర్పడాలంటే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు ఏనుగు గుర్తుపై వేసి బహుజన్ సమాజ్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు చింత గణేష్,నియోజకవర్గ కోశాధికారి చింత ప్రసాద్, సీనియర్ నాయకులు భాషిపాక కుమార్, ఎడవల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# 'ఆర్య' నా జీవితాన్ని మార్చేసిన సినిమా

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్**

చిత్రం. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. 2004 మే 7న ఈ మూవీ రిలీజైంది. ఈ బ్లాక్ బస్టర్ సినిమా విడుదలై 20 ఏళ్లు అయ్యింది. ఈ స్పెషల్ మూమెంట్‌ను ఇప్పుడు చిత్ర యూనిట్ ఘనంగా సెలబ్రేట్ చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ సుకుమార్, నిర్మాత దిల్ రాజు, మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, శివ బాలాజీ, సుబ్బరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా... ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ ''ఆర్య' ఈ ఏడాదికి 20 ఏళ్లు అవుతుందని రాజుగారు అన్నారు. అప్పుడు కచ్చితంగా సెలబ్రేట్ చేస్తామని నేను అన్నాను. ఆర్య సినిమా గురించి చెప్పాలంటే.. నా జీవితంలో అతి పెద్ద మరచిపోలేని క్షణం.. అది నా జీవితాన్ని మార్చేసిన సినిమా అని చెబుతాను. గంగోత్రి సినిమా హిట్ అయ్యింది.. కానీ నాకు పర్సనల్ గా గుర్తింపు రాలేదు. నా మార్క్ నేను క్రియేట్ చేయలేకపోయాను. ఏడాది పాటు ఖాళీగా కూర్చున్నాను. రోజుకు మూడు కథలు వినేవాడిని. సినిమాలు చూస్తుండేవాడిని. ఎలాగైనా సినిమా చేయాలని ఫిక్స్ అయిపోయాను. కథ వింటున్నాను కానీ, మ్యాజిక్ ఎక్కడా తగలటం లేదు. అప్పుడు హీరో తరుణ్ నాకు మంచి ఫ్రెండ్. తను నాకు ఫోన్ చేసి ఇలా రాజుగారు నాకోసం దిల్ సినిమా వేస్తున్నారు. నేను చూడటానికి వెళుతున్నాను. నువ్వు కూడా వస్తావా అన్నారు. నేను ఆల్ రెడీ సినిమాను రెండు సార్లు చూశాను. నాకు సినిమా నచ్చింది. అయినా వస్తానని ప్రసాద్ ల్యాబ్ కి వెళ్లాను. అక్కడ సుకుమార్ గారు నన్ను కలిశారు. కథ చెబుతానన్నారు.. చెప్పారు. నాకు మైండ్ బ్లోయింగ్ గా కథ నచ్చింది. ఇడియట్ సినిమాలాంటి సినిమా చేయాలని కోరిక ఉండేది. సుకుమార్ గారు నాకు ఆర్య కథ చెబుతుంటే.. ఇదే నా ఇడియట్ సినిమా అనిపించింది. అందరం కొత్తవాళ్లం. చాలా స్ట్రగుల్స్ పడ్డాం. కథ చాలా బావుందని గట్టి నమ్మకముండేది. ఈ సందర్భంలో వినాయక్‌గారికి స్పెషల్ థాంక్స్ చెప్పాలి. ఎందుకంటే.. సుకుమార్ గారు సినిమా చేయగలరా లేరా అనే ఆలోచన ఉండేది. అప్పుడు వినాయక్ గారు మా ఇంటికి వచ్చి మీరు నన్ను నమ్మి సినిమా తీయండి.. ఆ కుర్రాడు సినిమా బాగా తీయగలడు అన్నారు. ఆ మాట మాకెంతో బలమిచ్చింది. ఒకవేళ ఏదైనా సీన్ మీకు బాగోలేదనిపిస్తే నేను వచ్చి తీసిపెడతా అన్నారు. ఆరోజు ఆయన అలా చెప్పటం గొప్ప. ఈ సందర్భంగా వినాయక్ గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నాను. వారం రోజుల పాటు ట్రయల్ షూట్ చేశాం. సుకుమార్ గారు అత్యద్భుతంగా సినిమాను తెరకెక్కించారు. ఇది సినిమా గ్రేట్ సెన్సేషన్ అవుతుందని అందరిలో నమ్మకం వచ్చేసింది. ఆర్య సినిమా జర్నీ గురించి మాటల్లో చెప్పలేను. ఈ సినిమాకు పని చేసిన అందరూ డైరెక్టర్స్ అయ్యారు. తొలి రోజున సినిమా 40 శాతం ఓపెనింగ్ మాత్రమే వచ్చింది. పది వారాల సినిమా అని టాక్ వచ్చింది. నేను, సుకుమార్ కాస్త డల్ అయ్యాం. తెలియని కోపం వచ్చేస్తుంది. ఈ స్టేజ్ లో పది వారాల టాక్ రావటం గొప్ప అని మా నాన్నగారు అంటే .. ఏంటి పది వారాలు.. 125 డేస్ మూవీ అది అని గట్టిగా అన్నాను. అది పిచ్చెనా అనుకోండి, ఇంకేమైనా అనుకోండి.. అలా అనేశాను. కానీ నిజంగానే చిరంజీవిగారి చేతుల మీదుగా 125 డేస్ షీల్డ్ తీసుకున్నాను. నా లైఫ్ జీరోతో స్టార్ట్ అయ్యింది. గంగోత్రి హిట్ అయినా నేను 100కి వెళ్లిపోయాను. అయితే ఆర్య సినిమాతో +100కి చేరిపోయాను. నేను కూడా మీ అందరి సపోర్ట్ తో మంచి సినిమాలు చేస్తున్నాను. ఈ స్థాయిలో మమ్మల్ని నిలబెట్టిన తెలుగు ప్రేక్షకులకు థాంక్స్'' అన్నారు.

# రెడ్ డ్రెస్ లో అందాల ఆ'కృతి'

పలు కమర్షియల్ యాడ్స్ లో నటించి గుర్తింపు దక్కించుకున్న కృతి సనన్ కు తెలుగు లో మహేష్ బాబుకు జోడీగా 1- నేనొక్కడినే సినిమాలో హీరోయిన్ గా నటించే ఛాన్స్ దక్కింది. సుకుమార్ రూపొందించిన ఆ సినిమా కమర్షియల్ గా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వకపోవడంతో టాలీవుడ్ లో ఎక్కువ సినిమాలు చేసే ఛాన్స్ రాలేదు. సౌత్ లో దక్కని ఆఫర్లు బాలీవుడ్ లో ఈ అమ్మడి తలుపు తట్టాయి. హిందీలో ఈ అమ్మడు స్టార్ హీరోలందరితో కూడా నటించే అవకాశాన్ని దక్కించుకుంది. బాక్సాఫీస్ వద్ద ఈ అమ్మడు నటించిన పలు సినిమాలు భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. 2021 లో మిమీ సినిమాకు గాను ఈ అమ్మడు జాతీయ అవార్డును సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ మొదటి సినిమా హీరోపంతి లో హీరోయిన్ గా కృతి నటించి మెప్పించింది. ఈ సినిమాలో కృతి నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కడంతో పాటు ఆ తర్వాత ఎన్నో సినిమా ఆఫర్లు వచ్చాయి. ఇటీవల ప్రభాస్ కు జోడీగా ఆదిపురుష్ సినిమాలో సీత పాత్రలో నటించి మెప్పించింది. ఇక ఈమె సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా సోషల్ మీడియాలో కంటిన్యూగా సందడి చేస్తూనే ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు నెట్టింట షేర్ చేసిన ఈ రెడ్ డ్రెస్ అందాల ఫోటో షూట్ కి నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఈ పిక్స్ కి లక్షల్లో లైక్స్ వచ్చాయి. నెట్టింట వైరల్ అవుతున్న ఈ ఫోటోలను చూస్తూ ఉంటే ముందు ముందు బాలీవుడ్ లో ఈ అమ్మడు మరిన్ని స్టార్ హీరోల సినిమాలను చేయడం కన్ఫర్మ్ గా తెలుస్తోంది. మరో పదేళ్ల పాటు కృతి సనన్ కి బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా క్రేజ్ కొనసాగవచ్చు అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. పుష్ప 2 సినిమాలో కృతి సనన్ ను ఐటం సాంగ్ కోసం సంప్రదించారు అనే వార్తలు వచ్చాయి. అదే కనుక నిజం అయితే కచ్చితంగా పాన్ ఇండియా రేంజ్ లో పుష్ప 2 కి అది మంచి అదనపు బలం అవ్వడం ఖాయం అంటూ ఇండస్ట్రీ వర్గాల అంటున్నారు. మరి ఆ వార్త ఎంత వరకు నిజం అనేది చూడాలి.



# హ్యాపీ బర్త్ డే టు విజయ్ దేవరకొండ



ఒకప్పుడు తన సినిమాను రిలీజ్ చేసేందుకు సపోర్ట్ కోసం వెతుకుతూ ఇబ్బందులు పడిన యంగ్ హీరో విజయ్ దేవరకొండ..ఇవాళ తన సినిమాలను గ్రాండ్ గా పాన్ ఇండియా రిలీజ్ కు తీసుకొస్తున్నాడు. తెలుగుతో పాటు భాషలకు అతీతంగా తమిళ, కన్నడ, మలయాళ, హిందీ ప్రేక్షకుల్ని మెప్పిస్తూ వారి అభిమానం పొందుతున్నాడు.విజయ్ సాగిస్తున్న ఈ జర్నీ యంగ్ టాలెంట్ ను ఇన్స్ పైర్ చేస్తోంది. ఇండస్ట్రీలోకి రావాలనుకున్న కొత్త వాళ్లు తమకూ విజయ్ దేవరకొండ లాంటి ఒక మంచి కెరీర్ ఉంటుందనే హోప్స్ పెట్టుకుంటున్నారు. తన సక్సెస్ తో చాలా మందికి రోల్ మోడల్ అయ్యాడు విజయ్. ఇవాళ విజయ్ దేవరకొండ బర్త్ డే సందర్భంగా ఆయన జర్నీ చూస్తే.. ఎవడే సుబ్రహ్మణ్యం సినిమా చూస్తున్నవాళ్లకు విజయ్ దేవరకొండ ఎవరో తెలియదు. రిషి క్యారెక్టర్ లో ఎంతో సహజంగా, ఈజ్ తో నటిస్తున్న అతన్ని చూసి ప్రేక్షకులు ఇంప్రెస్ అయ్యారు. పెళ్లి చూపులు సినిమాతో హీరోగా విజయ్ దేవరకొండ ప్రతిభ అందరికీ తెలిసింది. బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించిన ఈ సినిమా నేషనల్ అవార్డ్ పొందింది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా రూపొందించిన మాస్టర్ పీస్ అర్జున్ రెడ్డి విజయ్ కెరీర్ కు ఒక బెంచ్ మార్క్ మూవీ అయ్యింది.హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన గీత గోవిందం విజయ్ కెరీర్ లో మరో స్పెషల్ మూవీగా నిలిచింది. ఖుషి, ఫ్యామిలీ స్టార్ సినిమాలు విజయ్ దేవరకొండను సకుటుంబ ప్రేక్షకుల దగ్గరకు మరింతగా చేర్చాయి. సినిమా మీద ప్యాషన్, నటన మీద ప్రేమ, హీరోగా విజయ్ చూపించే డెడికేషన్ అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఆయన మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ లో సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తున్న వీడీ 12 సినిమా విశాఖలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సెట్ లోనే విజయ్ తన బర్త్ డే సెలబ్రేట్ చేసుకోనున్నారు. క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్న విజయ్ దేవరకొండకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

# గ్రాండ్ గా 'వృషభ' ట్రైలర్ & లిరికల్ సాంగ్ లాంచ్



వీకే మూవీస్ & శ్రీ జె పి ప్రొడక్షన్స్ పతాకాలపై జీవన్ రెడ్డి, అలేఖ్య జంటగా ఉమా శంకర్ రెడ్డి నిర్మాతగా, మల్లికా రెడ్డి కోప్రొడ్యూసర్ గా, అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం వృషభ. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్, లిరికల్ సాంగ్ లాంచ్ కార్యక్రమం ఈ రోజు దివంగత నటుడు జయప్రకాష్ రెడ్డిగారి జయంతి సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన సీనియర్ దర్శకుడు వి.సముద్ర మాట్లాడుతూ...`ట్రైలర్ తో పాటు ఒక పాట విన్నాం చాలా బాగున్నాయి. హీరో, హీరోయిన్స్ చాలా నేచరల్ గా ఉన్నారు. దర్శకుడుకి ఈ చిత్రం మంచి పేరు తేవాలని కోరుకుంటూ నిర్మాతకు శుభాకాంక్షలు ` అన్నారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ...ట్రైలర్ చూడగానే ఇది డిఫరెంట్ సబ్జెక్ట్ అనిపించింది. విన్న పాట కూడా చాలా బావుంది. సంగీతం, సాహిత్యం, సినిమాటోగ్రఫీ ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. జయప్రకాశ్ రెడ్డి గారి కూతురు నిర్మాతగా చేయడం సంతోషం. ఈ చిత్రం దర్శక నిర్మాతలకు నా శుభాకాంక్షలు అన్నారు. సీనియర్ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ...``ట్రైలర్, విన్న పాట , టైటిల్ చాలా బావున్నాయి. కళ పట్ల అభిమానంతో ఈ టీమ్ సినిమా చేసినట్లు అర్థమవుతోంది. టీమ్ అందరికీ నా శుభాకాంక్షలు`` అన్నారు. లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ...జయ ప్రకాష్ రెడ్డి గారి కూతురు ఈ సినిమాతో కో ప్రొడ్యూసర్ గా పరిచయం అవుతున్నారు. ట్రైలర్, మ్యూజిక్ బాగుంది. గోమాత మీద సినిమా తీయడం ఇదే ప్రథమం. ఈ సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల మాట్లాడుతూ...``మా ప్రొడ్యూసర్ ఉమా శంకర్ గారు ఒక మంచి కథ రాసుకొని నన్ను అప్రోచ్ అయ్యారు. ఈ కాన్సెప్ట్ మీద చాలా హార్డ్ వర్క్ చేసాం. టీమ్ అంతా ఎంతో బాగా సహకరించారు. హీరో జీవన్ రెడ్డి గారు సినిమా కోసం ప్రాణం పెట్టారు. హీరోయిన్ కూడా ఎంతో శ్రమించారు. సంగీతం, సినిమాటోగ్రఫీ బాగా కుదిరింది. ఎమ్ ఎల్ రాజా నాకు మంచి మిత్రుడు. అద్భుతమైన పాటలిచ్చారు. త్వరలో మిగతా పాటలు రిలీజ్ చేస్తాం`` అన్నారు.

# స్నేహం, జీవితాలకు సంబంధించిన భావోద్వేగ కథే 'కృష్ణమ్మ'

**: సత్యదేవ్**




వెర్సటైల్ హీరో సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ'. వి.వి. గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మించారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ సినిమాను మే 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నాయి. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ మీడియాతో 'కృష్ణమ్మ' సినిమా గురించి ప్రత్యేకంగా ముచ్చటించారు. కృష్ణమ్మ సినిమా అందరూ ఓకే అయ్యాక నేను చివర్లో వచ్చాను. శివ గారికి నచ్చి ప్రజెంటర్ అయ్యారు. కాలభైరవ కూడా వచ్చారు. చివర్లో హీరోగా నేను వచ్చాను. డైరెక్టర్ గోపాలకృష్ణ నిర్మాత కృష్ణ గారికి కథ చెప్పి ఒప్పించారు. ఆ కథని కృష్ణ గారు శివ గారికి వినిపిస్తే నచ్చి ప్రజెంటర్ గా మారారు. విజయవాడ అంటే పాలిటిక్స్, రౌడీయిజం అని చెప్తారు. కానీ అది కాదు అని చెప్పే కథే ఈ కృష్ణమ్మ. ఇది ముఖ్యంగా ముగ్గురు స్నేహితుల కథ. వాళ్ళ చిన్న జీవితాలు, వాళ్ళకి ఒక మంచి ఫ్యామిలీ ఉండాలి అనుకునే ముగ్గురు ఫ్రెండ్స్. కానీ అలాంటి డ్రీమ్ చెడగొడితే వీళ్ళు ఏం చేశారు అనేదే ఉంటుంది. దీంట్లో రౌడీయిజం, పాలిటిక్స్ ఏం ఉండవు. సినిమాలో హీరో చేసే పని నేను చేయాలి, అతన్ని కొట్టాలి అనిపిస్తే ప్రేక్షకులకు సినిమా కనెక్ట్ అయినట్టే. ఈ సినిమా చూస్తుంటే ప్రేక్షకుడు అలాగే కనెక్ట్ అవుతాడు. వించిపేట భద్ర అనే క్యారెక్టర్ కోసం, విజయవాడ స్లాంగ్ కోసం, ఆ బాడీ లాంగ్వేజ్ కోసం, కథలో కొన్నేళ్ల తర్వాత 40 ఏళ్ళ వ్యక్తిగా, పొగరు, పగ.. ఇలాంటివి అన్ని చూపించాలి కాబట్టి కొంచెం ఛాలెంజింగ్ గా అనిపించింది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు ఇది డిఫరెంట్. ఇక ఇది రియల్ గా జరిగిన కొన్ని సంఘటనల నుంచి తీసుకొని ఫిక్షనల్ గా రాసిన పాత్ర, కథ.



# అందాల మానుషి కిల్లింగ్ లుక్

67వ మిస్ వరల్డ్ 2017 కిరీటంను దక్కించుకున్న హర్యానా బ్యూటీ మానుషి చిల్లర్ భారత్ తరపున ఈ కిరీటం దక్కించుకున్న ఆరవ యువతిగా నిలిచింది. అందంతో పాటు నాలడ్జ్ ఉన్న బ్యూటీ మానుషి చిల్లర్. నటిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు ఇప్పటికే పలు సినిమాల్లో నటించింది. సామ్రాట్ పృథ్వీరాజ్ సినిమాలో హీరోయిన్ గా నటించడం ద్వారా బాలీవుడ్ కు పరిచయం అయిన ఈ అమ్మడు ఆ తర్వాత మరికొన్ని సినిమాల్లో నటించింది. కానీ అవేవి కూడా ఈమెకు సక్సెస్ ను తెచ్చి పెట్టలేదు. ఇటీవలే ఈ అమ్మడు తెలుగు లో ఆపరేషన్ వాలంటైన్ సినిమాలో నటించింది. వరుణ్ తేజ్ నటించిన ఆ సినిమా కూడా కమర్షియల్ గా నిరాశ పరిచింది. అయితే మానుషి చిల్లర్ అందానికి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా మరో ఫోటో షూట్ తో ఈ అమ్మడు అదరగొట్టింది. యాష్ కలర్ నెట్టెడ్ డిఫరెంట్ ఔట్ ఫిట్ లో మానుషి చిల్లర్ క్లీవేజ్ షో చేస్తూ థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ షేర్ చేసిన ఈ ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమె చూపుల్లో మత్తు మందు ఏదో ఉంది అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందాల ముద్దుగుమ్మ కు కాలం కలిసి రాకపోవడం వల్లే ఇప్పటి వరకు సినిమాల్లో సక్సెస్ దక్కలేదు. ముందు ముందు ఈ అమ్మడు సినిమాలు మరియు వెబ్ సిరీస్ ల్లో స్టార్ గా దూసుకు పోవడం ఖాయం అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# 31న భజే వాయు వేగం



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మీద హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న "భజే వాయు వేగం" సినిమా రిలీజ్ డేట్ ను ఈరోజు అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ నెల 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. "భజే వాయు వేగం" సినిమాకు ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా "భజే వాయు వేగం" సినిమా రూపొందింది. టీజర్, లిరికల్ సాంగ్ తో ఇప్పటికే ఆడియెన్స్ లో "భజే వాయు వేగం" సినిమా ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. బిగ్ స్క్రీన్స్ మీద ఈ సినిమాను చూడాలనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో ఏర్పడుతోంది. రేపు ఉదయం 9.09 నిమిషాలకు "భజే వాయు వేగం" సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ పిచ్చిగా 'సెట్ అయ్యిందే'ను రిలీజ్ చేస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.